prajathapana.com
News that matters



**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**

సంపుటి :01 సంచిక: 111 బుధవారం 14 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

# జనవరి 22న అయోధ్య ఆలయం ప్రారంభం

**ప్రజా తపన ,లక్నో :**



వచ్చే ఏడాది జనవరి 22వ తేదీన అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముడిని ప్రతిష్ఠించబోతున్నారు. పూజకు హాజరుకావాలంటూ ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పంపారు. దీనిపై ప్రధాని మోదీ నుంచి ఇంకా స్పందన రాలేదు. రామ మందిరాన్ని దర్శించుకోవాలనే కోట్లాది మంది భక్తుల నిరీక్షణకు తెరపడనుంది. రామమందిరంలో శ్రీరాముడి విగ్రహప్రతిష్ట వచ్చే జనవరి 22 జరగనుంది. ఈ సమయంలో దేశంలోని అన్ని ప్రాంతాల్లోని శ్రీరాముని ఆలయాలను అలంకరిస్తారు. శ్రీరామ జన్మభూమి ఆలయంలో నిర్వహించే ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దేశంలోని వివిధ ప్రాంతాల్లో వర్చువల్గా ప్రదర్శిస్తారు. క్రౌడ్ మేనేజ్ మెంట్ కు సంబంధించి సమగ్ర ప్రణాళికను కూడా సిద్ధం చేశారు. ఇప్పటి వరకు గర్భగుడి పై భాగంలో పనులు జరుగుతున్నాయి. 2023 అక్టోబర్ నాటికి రామాలయం మొదటి అంతస్తు సిద్ధమవుతుందని, 22 జనవరి 2024న నాటికి ప్రతిష్టకు సిద్ధమవుతున్నట్టు ట్రస్టు నిర్వహకులు తెలిపారు. సుమారు ఏడు రోజుల పాటు ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత రామ భక్తులను ఆలయంలోకి ప్రవేశం కల్పిస్తారు. అయోధ్య రామ మందిర నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తుది రూపుకు తీసుకొచ్చేందుకు అంతా సిద్ధమవుతోంది. ఎప్పటికప్పుడు ఈ నిర్మాణ పనులపై అప్‌డేట్స్ ఇస్తున్న ట్రస్ట్

02

# వారాహి యాత్రకు సర్వం సిద్ధం

**ప్రజా తపన ,కాకినాడ :**



కాకినాడ జిల్లా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో బుధవారం నంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టే వారాహి యాత్రకు పోలీసులు అనుమతి ఇచ్చారు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర దించుతూ పర్మిషన్ ఇచ్చారు. దీంతో టూర్ షెడ్యూల్‌ను జనసేన రిలీజ్ చేసింది. జనసేన కార్యాలయంలో యాగం చేస్తున్న పవన్ కల్యాణ్ పూర్ణాహుతితో యాగం పూర్తి చేశారు. అనంతరం అన్నవరం బయల్దేరి వెళ్లారు. పవన్ కంటే ముందుగానే వారాహి వాహనం అన్నవరం చేరుకోనుంది. అనుమతి విషయంలో రెండు రోజులుగా చాలా చర్చ నడిచింది. ప్రభుత్వం కావాలని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా సంయమనంతో న్యాయపోరాటం చేస్తామని జనసేన ప్రకటించింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లా నేతలతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటు అనుమతి విషయంలో ఫాలో అప్ చేశారు. అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమవుతూ వచ్చారు. చివరకు అనుమతి రావడంతో అంతా యాత్ర విజయం చేసే అంశంపై దృష్టి పెట్టారు. ఒక రోజు ముందుగానే అన్నవరం చేరుకోనున్న పవన్ కల్యాణ్.. అన్నవరం కొండపైనే రాత్రి బస చేస్తారు. బుధవారం ఉదయం రత్నగిరి సత్యదేవుని దర్శనం చేసుకున్నాక అనంతరం వారాహి వాహనానికి పూజలు చేయించి అక్కడి నుంచి యాత్రకు బయల్దేరనున్నారు. అయితే

02



## అవినాష్ బెయిల్ రద్దు

### 19కు విచారణ వాయిదా

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

వైఎస్ వివేకా హత్య కేసులో కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మంగళవారం నాడు విచారణ జరిగింది. తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ డాక్టర్ సునీత నర్రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సునీతకు సహకరించేందుకు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రాను అనుమించింది సుప్రీంకోర్టు బెంచ్. ఈ పిటిషన్ అత్యవసరంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించింది ధర్మాసనం. అవినాశ్ కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమా? లేదా? విచారణకు సహకరిస్తున్నాడా? లేదా? అన్నది దర్యాప్తు సంస్థ వ్యవహారం అని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు సెలవుల అనంతరం విచారణను స్వీకరిస్తామని బెంచ్ తెలిపింది. తదుపరి విచారణను జూన్ 19వ తేదీకి వాయిదా వేసింది ధర్మాసనం.కాగా, వివేకా హత్య కేసు

02

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు



02

# 3 ఆన్ లైన్ గేములపై నిషేధం

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**



ఇందుకోసం ప్రభుత్వం బ్లూప్రింట్‌ను సిద్ధం చేసింది. ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి తొలిసారిగా కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఈ విషయాలను తెలిపారు. ఆన్ లైన్ గేమ్స్ లో మొదటిది బెట్టింగ్‌తో కూడిన గేమ్స్ , రెండవది, వినియోగదారుకు హాని కలిగించేవి, మూడవది, వ్యాసనపరులుగా మార్చే గేమ్స్ ఇలా మూడురకాల కేటగిరీలుగా విభజించారు. ఆటలో ఈ కేటగిరీలు ఏవైనా కనిపిస్తే, అవి నిషేధానికి

02

## ఢిల్లీ, జమ్మూలలో కంపించిన భూమి



02

# మరో 2 రోజుల్లో వానలు

**ప్రజా తపన ,హైదరాబాద్:**



మరో రెండు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో 38-40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలో మార్పులు వస్తాయని.. ఎండలు కొద్ది కొద్దిగా తగ్గుతాయనీ ఐఎండీ హెచ్చరించింది. మరోవైపు సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని

02

# జనవరి 22న అయోధ్య ఆలయం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పుడు మరో ఆసక్తికర విషయం వెల్లడించింది. రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ ముహూర్తం ఎప్పుడో చెప్పింది.వచ్చే ఏడాది జనవరి 22వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్టు ట్రస్ట్ ప్రకటించింది. జనవరిలోనే ఆలయ సందర్శనకు భక్తులకు అనుమతి ఇవ్వనున్నారు. అయితే... అప్పటికీ కొంత మేర పనులు మిగిలి ఉంటాయని, భక్తులకు అనుమతినిస్తూనే ఆ పనులు కొనసాగిస్తామని ట్రస్ట్ వెల్లడించింది.సాలిగ్రామాలతో రాముడు, సీత విగ్రహాలను చెక్కనున్నారు. ఇందుకోసం నేపాల్ నుంచి ప్రత్యేక శిలల్ని తెప్పించారు. గండకి నదీ తీరంలో వీటిని గుర్తించి తీసుకొచ్చారు. ఈ శిలలకు 6 కోట్ల సంవత్సరాల చరిత్ర ఉన్నట్టు భావిస్తున్నారు. రాముడి విగ్రహం తయారయ్యాక..స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ప్రాణపతిష్ఠ చేయనున్నారు. ఇదే విషయాన్ని శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. ఇప్పటికే ఆలయ నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇవి మూడు రెట్లు పెరిగాయి. రాముడి విగ్రహ తయారీపై ప్రత్యేక దృష్టి సారించింది రామ మందిర ట్రస్ట్. దాదాపు ఆరడుగుల రాముడి విగ్రహాన్ని తయారు చేయించి...వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి ప్రతిష్ఠించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అయితే..ఈ విగ్రహ తయారీ కోసం ప్రత్యేక శిలలు తెప్పించింది. నేపాల్ నుంచి రెండు సాలగ్రామ శిలలను తరలించారు. ఇప్పటికే ఇవి అయోధ్యకు చేరుకున్నాయి. రామ మందిర ప్రాంగణానికి చేరుకోగానే పూజారులు, స్థానికులు ఆ శిలలకు ఘనస్వాగతం పలికారు. పూలతో అలంకరించారు. పూజలు చేశారు. ఆ తరవాత ఆ శిలలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు అప్పగించారు.రాముడితో పాటు సీతా దేవి విగ్రహాన్నీఈ శిలతోనే తయారు చేస్తున్నారు. గర్భాలయంలో ఈ రెండు విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. నేపాల్‌లోని కలి గండకి నదీ తీరంలో ఈ శిలలను సేకరించారు. వీటిని సీతాజన్మ స్థలిగా భావించే జానక్‌పూర్ నుంచి ప్రత్యేక క్రేన్‌ల ద్వారా అయోధ్యకు తరలించారు. ఈ రెండు సాలగ్రామ శిలల్లో ఒక దాని బరువు 18 టన్నులు కాగా...మరోటి 16 టన్నులు. విగ్రహ తయారీకి ఈ రెండు శిలలు అనువుగా ఉన్నట్టు అధికారులు నిర్ధారించారురాముడి ఆలయంతో పాటు అదే ప్రాంగణంలో మిగతా దేవుళ్ల ఆలయాలూ నిర్మించనున్నారు. ఈ కాంప్లెక్స్‌లో సూర్యాలయం, గణేషుడి ఆలయం, హనుమాన్, అన్నపూర్ణ మాత ఆలయాలు నిర్మించాలని ట్రస్ట్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. పార్క్ వెలుపల అగస్త్య, విశ్వామిత్ర, వశిష్ఠ, మాతా శబరి, జటాయు, అహల్య ఆలయాలు నిర్మించనున్నారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో సుగ్రీవ ఆలయం కూడా నిర్మించాలని నిర్ణయించారు. శ్రీరామ జన్మభూమి కాంప్లెక్స్‌లో సుగ్రీవుని ఆలయం కూడా రూపుదిద్దుకోనుంది. ఇప్పటికే అయోధ్యలో రామాలయ గోపురం కనిపిస్తోంది. స్తంభాలను ఎక్కడికక్కడ పేర్చడం వల్ల ఓ రూపుకు వచ్చింది. మొదటి అంతస్తు ఎత్తు దాదాపు 20 అడుగులుగా ఉండనుంది.

# అవినాష్ బెయిల్ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తును ఈ నెల 30వ తేదీలోగా ముగించాలని సుప్రీంకోర్టే స్వయంగా చెప్పిందని సునీత గుర్తు? చేశారు. ఈలోగా ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, ఇంకో దర్మాసనం పెట్టిన డెడ్‌లైన్‌ను తాము మార్చలేమని స్పష్టం చేసింది. ఇక దర్యాప్తు సంస్థ(సీబీఐ)కు తన వాదన వినిపించే అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టును సునీత కోరగా.. అది ఆ సంస్థ ఇష్టం అని, అందుకే జులై 3వ తేదీకి విచారణ వాయిదా వేస్తామని బెంచ్ పేర్కొంది. ఇక ఈ కేసులో హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను కూడా తప్పుపట్టారు సునీత. మొత్తంగా వాదనలు విన్న ధర్మాసనం.. ఈ కేసులో ఎలాంటి నోటీసులు ఇచ్చేందుకు తాము సిద్ధంగా లేమని, పిటిషనర్ కోరినందున తదుపరి విచారణను జూన్ 19వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది సుప్రీం కోర్టు బెంచ్.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలిసిన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు

**ప్రజా తపన ,నెల్లూరు**



భారతదేశ 13వ మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారిని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గారు, కేంద్ర విద్యాత్మక, కార్యనిర్వహక సిబ్బంది నెల్లూరులోని వెంకటాచలం వద్ద గల స్వర్ణభారతిట్రస్ట్ లో మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా సాహిత్యాల మీద కేంద్రంలో జరుగుతున్న పరిశోధనల్ని అడిగి తెలుసు కున్నారు. ఈ కేంద్రం తెలుగు భాషాసాహిత్య ప్రాచీనత, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని భవిష్యత్ పరిశోధకులకు, భాషాభిమానులకు అందించే ఆకరంగా తయారవ్వలని సూచించారు. స్థానీయమైన భాషాపరిమళాల్ని గుర్తించి దాని ఔన్నత్యాన్ని అందుబాటులోకి తేవాలని వారు తెలిపారు. ఈ సంస్థకు అవసరమైన మేరకు వ్యవస్థాగత నిర్మాణపరమైన సహాయ సహకారాలు ఎల్లవేళల అందిస్తానని భరోసా ఇచ్చారు.

# వారాహి యాత్రకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

అన్నవరం పుణ్యక్షేత్రం వద్ద ఎటువంటి రాజకీయ కార్యకలాపాలు, జెండాలు పట్టుకురావడం, ప్రసంగాలు చేయడం నిషిద్ధమని అటువంటివి జరక్కుండా చూసుకోవాలని జనసేన ముఖ్యనాయకత్వానికి అన్నవరం దేవస్థానం ఈవో ఆజాద్ ఇప్పటికే ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు.జనసేన అధినేత పవన్ సత్యదేవుని సన్నిధిలో పూజలు చేసి యాత్రను ప్రారంభించనున్న వేళ ఆలయ అధికారులు అప్రమత్తం అయ్యారు. జనసేనాని కోసం పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, అభిమానులు రత్నగిరిపైకి తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. శుభ ముహూర్తాలు ఎక్కువగా ఉండడం, సెలవులతో భక్తుల రద్దీ కూడా ఎక్కువగా ఉంది. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. కొండపైకి ఎటువంటి జెండాలుతో రాకుండా, పరిమితికి మించిపైకి రాకుండా కొండ క్రిందనే దేవస్థానం ముఖ ద్వారం వద్దనే అడ్డుకుంటున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సహకరించాలని అధికారులు కోరుతున్నారు.అన్నవరం దేవస్థానానికి చేరుకోనున్న జనసేన అధినేత పవన్ బస కోసం పల్లవి గెస్ట్ హౌస్‌లో ఏర్పాట్లు చేశారు. ఉదయమే సత్యదేవుని దర్శించుకున్న అనంతరం వారాహి వాహనానికి సత్యదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిస్తారు. అన్నవరం నుంచి ప్రత్తిపాడు నియోజకవర్గం కత్తిపూడి వరకు రోడ్‌షో, అనంతరం కత్తిపూడిలో బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

వారాహి యాత్ర బహిరంగ సభల షెడ్యూల్

14 జూన్ 2023 –కత్తిపూడి సభ 16 జూన్ 2023 –పిఠాపురం వారాహి యాత్ర సభ

18 జూన్ 2023 –కాకినాడల వారాహి యాత్ర సభ

20 జూన్ 2023 – ముమ్మిడివరంవారాహి యాత్ర సభ

21 జూన్ 2023 – అమలాపురం వారాహి యాత్ర సభ

22 జూన్ 2023 – పి.గన్నవరం నియోజకవర్గం మీదుగా వారాహి యాత్ర మలికిపురంలో సభ

23 జూన్ 2023 ? నరసాపురంలో వారాహి యాత్ర సభ

కోనసీమ జిల్లాలో తొలగని అడ్డంకులు..

కాకినాడ జిల్లాతోపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూడా జనసేన అధినేత వపన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేపట్టనున్న నేపథ్యంలో రెండు జిల్లా ఎస్పీలకు అనుమతులు కోరుతూ ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ముఖ్యనాయకులు ఇరు జిల్లా ఎస్పీలను కలిసి అనుమతులు కోరుతూ పత్రాలను, రూట్ మ్యాప్ లు సమర్పించారు. అయితే ఇప్పటికే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని పోలీసులు వెల్లడించారు. కోనసీమ జిల్లాలో వారాహి యాత్రకు సంబంధించి అనుమతులు గురించి ఇంకా స్పష్టత లభించలేదు. పవన్ ప్రోగ్రాం మినిట్ టూ మినిట్ వివరాలు ఇవ్వలేదని అందుకే అనుమతులు ఇంకా లభించలేదని పోలీసు వర్గాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ పోలీసులు వారాహి యాత్రకు మోకాలడ్డితే కోర్టును ఆశ్రయించాలని జనసేన పార్టీ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది

# 3 ఆన్ లైన్ గేములపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

గురవుతాయి. నిబంధనలను నోటిఫై చేసిన తర్వాత మూడు నెలల్లో స్వీయ నియంత్రణ సంస్థను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.ఆన్‌లైన్ గేమ్‌లను ఉపయోగించి యువకులను చట్టవిరుద్ధంగా మార్చడానికి ప్రయత్నిస్తున్న రాకెట్‌ను ఘజియాబాద్ పోలీసులు ఇటీవల ఛేదించిన నేపథ్యంలో కొన్ని ఆన్‌లైన్ గేమ్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. అలాంటి గేమ్‌లపై నిషేధం విధించేందుకు సిద్ధమవుతోంది. బద్దో అలియాస్ షానవాజ్ ఖాన్ ద్వారా ప్రభావితమై తన కొడుకు ఇస్లాం మతంలోకి మారాడని ఘజియాబాద్‌లోని ఓ బాలుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.అయితే ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా మత మార్పిడులు జరుగుతున్నాయన్న అంశంపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందిస్తూ.. ఇలాంటి గేమ్‌లను నిషేధించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఒక ఫ్రేమ్‌వర్క్‌పై కసరత్తు చేస్తోందని చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖాన్, ఘజియాబాద్‌లోని ఒక మసీదు మతాధికారిపై ఫిర్యాదు ఆధారంగా ఉత్తరప్రదేశ్ చట్టవిరుద్ధమైన మత మార్పిడి నిషేధ చట్టం కింద కేసు నమోదు చేశారని తెలిపారు.

# మరో 2 రోజుల్లో వానలు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొంది. తెలంగాణ వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.దక్షిణ ఛత్తీస్ గఢ్ లో ద్రోణి ప్రభావంతో గత 24 గంటలుగా రాష్ట్రవ్యాప్తంగా నైరుతి, వాయవ్య గాలులు వీస్తున్నాయి. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. అటు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మెదక్, ఆదిలాబాద్, నిర్మల్, హనుమకొండ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నందున వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో సాధారణ ఉష్ణోగ్రత 36–38 డిగ్రీలుగా ఉండాల్సిందని ఐఎండీ శాస్త్రవేత్తలు తెలిపారు. అదే విధంగా రాబోయే 24 గంటల్లో ఇదే విధమైన వాతావరణం వుండే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని, మధ్య భాగంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే 5 రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టి.. 38–40 డిగ్రీలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా జూన్ 15 లేదా 16 నుండి రుతుపవనాల వాతావరణం, ముఖ్యంగా తెలంగాణలోని దక్షిణ ప్రాంతాలలో ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ లో మరో రెండు రోజుల పాటు 38–40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ శాస్త్రవేత్తలు తెలిపారు.అటు ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనీ, ఉరుములు–మెరుపులతో కూడిన ఈదురుగాలులు మరో 2–3 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆంధ్రాలోని నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని దక్షిణ ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమల్లో మరో రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో సాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే ఉత్తర కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మరో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

# ఢిల్లీ, జమ్మూలలో కంపించిన భూమి

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



దేశ రాజధాని ఢిల్లీ సహా పలు ఉత్తర భారతదేశ రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు ఆందోళనకు గురి చేశాయి. మంగళవారం (జూన్ 13) మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జమ్మూ కశ్మీర్ లోని దోడాలో భూకంపం ఆందోళనకు గురి చేసింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.4 గా నమోదు అయింది. దోడాలోని గందో భలేసా గ్రామానికి 18 కిలోమీటర్ల దూరంలో 30 కిలో మీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంప ప్రభావంతో దేశ రాజధాని ఢిల్లీ – ఎన్‌సీఆర్(నేషనల్ క్యాపిటర్ రీజియన్), పంజాబ్ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల్లో భూమి కంపించింది. ఢిల్లీలో దాదాపు 10 సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. జమ్మూ కశ్మీర్ లో రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రతతో భూమి కంపించగా, ఢిల్లీలో 4.0 తీవ్రతతో భూమి కంపించినట్లు అధికారులు తెలిపారు. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్లు, ఆఫీసుల నుంచి బయటకు పరుగులు తీశారు. మణిపూర్ లో సైతం 10 సెకన్ల పాటు భూ ప్రకంపనలు నమోదయ్యాయి. ఇక్కడ రిక్టర్ స్కేలుపై 3.2 తీవ్రత నమోదు అయింది. మంగళవారం మధ్యాహ్నం దోడా, కిష్తవార్ జిల్లాలో 5.4 తీవ్రతతో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ డైరెక్టర్ ఓపీ శర్మ తెలిపారు. దీని ప్రకంపనలు హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, పంజాబ్, ఢిల్లీ–ఎన్సీఆర్, ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లలో కనిపించింది. దోడాలో సంభవించిన ప్రధాన భూకంపం తర్వాత ఆయా రాష్ట్రాల్లో తేలికపాటి ప్రకంపనలు నమోదు అయ్యాయని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ డైరెక్టర్ ఓపీ శర్మ తెలిపారు. జమ్మూ కశ్మీర్ లో సంభవించిన భూకంపంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాలు, దుకాణాల నుంచి జనం రోడ్ల మీదకు పరుగులు తీశారు. పాఠశాలల్లో తరగతి గదులను ఉపాధ్యాయులు ఖాళీ చేయించారు. తక్షణమే విద్యార్థులు అందరినీ బయటకి పంపించారు. దోడా, కిష్తవార్, పంజాబ్ లోని లుధియానా, రోపర్, జలంధర్, అమృత్ సర్, సిమ్లా వంటి ప్రాంతాల్లో భూమి కంపించింది. భూ ప్రకంపనలతో కొన్ని చోట్ల భవనాలకు బీటలు వారాయి. కొన్ని చోట్ల భవనాలు కూలినట్లు సమాచారం. భూకంపం ప్రభావంతో వణికిపోయిన భవంతులను కొందరు వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ భూకంపం వల్ల ప్రాణనష్టం సంభవించినట్లు ఇప్పటి వరకైతే ఎలాంటి సమాచారం అందలేదు.

# వేడుకగా శ్రీ వకుళ మాత ఆలయ వార్షికోత్సవం

**తిరుపతి**

తిరుపతి రూరల్ మండలం పేరూరు బండ ( పాత కాల్వ) పై నిర్మించిన శ్రీ వకుళ మాత ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమాలు మంగళవారం వేడుకగా జరిగాయి. ఉదయం పుణ్యాహవచనం, కలశ స్థాపన, కలశ పూజ, విశ్వక్షేనారాధన జరిపారు. అనంతరం సంకల్ప పూజ, అగ్ని ప్రతిష్ట, మహాశాంతి హోమము, పూర్ణాహుతి , అష్టోత్తర శత కలశ స్నపనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆగమ సలహాదారులు మోహన రంగా చార్యులు, సీతారామాచార్యులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ దంపతులు, జేఈవో వీరబ్రహ్మం, ఆర్డీవో కనక నరసా రెడ్డి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు. అమ్మకు కానుక శ్రీ వకుళ మాత ఆలయ తొలి వార్షికోత్సవం సందర్భంగా తిరుమల నుండి ఆమె కుమారుడు శ్రీ వేంకటేశ్వర స్వామి 160 గ్రాముల బరువైన రెండు బంగారు హారాలు కానుకగా పంపారు. శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం ఈ ఆభరణాలను తీసుకువచ్చి జేఈవోశ్రీ వీరబ్రహ్మం కు అందజేశారు. మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా జేఈవో ఈ ఆభరణాలను ఆలయానికి అందించారు. మంత్రి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ వకుళ మాత చిత్రపటాలను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. శ్రీ వకుళ



మాత ఆలయం నిర్మించి ఏడాది అయిన సందర్భంగా టీటీడీ నిర్వహించిన వేడుకల్లో తాను పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని చెప్పారు. భక్తులకు వసతులు బాగా ఉన్నాయని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్ లో కమెడియన్ హరి

**తిరుపతి :**

జబర్దస్త్ కామెడీ షోలో కమెడియన్ గా కనిపించే హరి అనే వ్యక్తి ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో ఇరుక్కున్నాడు. చిత్తూరు జిల్లా పుంగనూరులో రూ.60 లక్షల విలువైన ఎర్రచందనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ తరలింపు వ్యవహారంతో హరికి సంబంధం ఉందని పోలీసులు చెబుతున్నారు. పరారీలో ఉన్న జబర్దస్ హరి కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఇతనిపై ఇప్పటికే అనేక కేసులు ఉన్నట్లుగా పోలీసులు చెబుతున్నారు.శేషాచలం అటవీ ప్రాంతంలో మాత్రమే లభ్యమయ్యే ఎర్రచందనంను విదేశాలకు అక్రమంగా తరలించి కొందరు కోట్లు గడిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, పోలీసులు ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నా ఎర్రచందనం స్మగ్లర్స్ మాత్రం సరికొత్త ప్రణాళికతో విచ్చలవిడిగా స్మగ్లింగ్ చేస్తున్నారు. తాజాగా ఎర్రచందనం అక్రమ రవాణాలో జబర్దస్త్ కామెడియన్ హరి హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కమెడియన్ హరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అసలు జబర్దస్త్ హరి ఎర్రచందనంను ఎక్కడికి తరలించేవాడో పోలీసులు తెలిపారు. పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.. పుంగనూరు పోలీసులకు వచ్చిన రహస్య సమాచారం మేరకు పుంగనూరు శివారు ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఐతే పోలీసులను చూసి రెండు వాహనాలు తప్పించుకునేందుకు ప్రయత్నం చేయగా, గమనించిన పోలీసులు ఆ రెండు వాహనాలను అడ్డగించి పట్టుకున్నారు. ఈ క్రమంలో ఓ వాహనం డ్రైవర్ పోలీసుల కన్ను కప్పి పరార్ కాగా, మరో వాహనం డ్రైవర్ కిషోర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు వాహనాలను తనిఖి చేయగా దాదాపు అరవై లక్షల విలువ గల పంతొమ్మిది ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలను సీజ్ చేశారు.పోలీసుల అదుపులో ఉన్న కిషోర్ ను విచారించగా ఎర్రచందనం అక్రమంగా భాకరాపేట అటవీ ప్రాంతంలో సేకరించి అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు సమీపంలోని కటిగనహళ్ళి గ్రామంకు తరలిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఎర్రచందనం అక్రమ రవాణాలో జబర్దస్త్ ఆర్టిస్ట్ హరి ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఐతే పోలీసులు పరార్ ఐనా ఎర్రచందనం స్మగ్లర్, ప్రధాన సూత్రధారి జబర్దస్త్ కమెడియన్ హరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జబర్దస్త్ కమెడియన్ హరిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసుల వద్ద రెండు కేసుల్లో నిందుతుడిగా ఉండగా, కాణిపాకం పోలీసు స్టేషను పరిధిలో ఒక్క కేసు, ఏర్పేడు పోలీసు స్టేషను పరిధిలో ఒక్క కేసులో నిందుతుడిగా ఉన్నట్లు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి వెల్లడించారు.గతంలో కూడా హరి పేరు స్మగ్లింగ్ విషయంలో తెరపైకి వచ్చింది. 2021 మే నెలలో చిత్తూరు జిల్లా భాకరాపేట సమీపంలోని చీకిమానుకోన అటవీప్రాంతంలో రెడ్ శాండల్ స్మగ్లింగ్ అవుతుందన్న సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది దాడులకు దిగారు. ఎనిమిది మంది స్మగ్లర్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో జబర్దస్త్ హరి అక్కడి నుంచి తప్పించుకున్నాడు. హరికి పలువురు స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పట్లో చీకిమానుకోన అటవీప్రాంతంలో పట్టుబడ్డ స్మగ్లర్ల నుంచి రెండు నాటు తుపాకులతో పాటు మూడు లక్షల రూపాయలు విలువ చేసే ఎర్రచందనం దుంగలను పోలీసులు సీజ్ చేశారు.

## ఆలస్యంగా ఆర్టీఏ అధికారుల ఎంట్రీ

**హైదరాబాద్ :**

రవాణా శాఖ అధికారులు నిద్ర లేచారు. స్కూళ్లు, కాలేజీల బస్సుల ఫిట్నెస్ పై దృష్టి సారించారు. ఈ క్రమంలో విద్యా సంస్థలు ప్రారంభమైన సోమవారం వేర్వేరు చోట్ల స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఫిట్నెస్ లేని కొన్ని బస్సులను సీజ్ కూడా చేసారు. ఇంతవరకు బాగానే ఉన్నా తీరా స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమైన తర్వాత తనిఖీలు చేస్తుండటంపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనేదో వేసవి సెలవుల్లో పూర్తి చేస్తే బాగుండేదని అంటున్నారు. ఇప్పుడు బస్సులు సీజ్ చేస్తుండటంతో తమ పిల్లలు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని చెబుతున్నారు. అధికార వర్గాల ద్వారా తెలుస్తున్న ప్రకారం రాష్ట్రం మొత్తం మీద ఇరవై అయిదు వేలకు పైగా స్కూల్, కాలేజీ బస్సులు ఉన్నాయి. వీటిలో కనీసం ఇరవై శాతం బస్సులకు ఫిట్నెస్ సరిగ్గా లేదని సమాచారం. ఈ నేపథ్యంలోనే రవాణా శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయా? లేదా? అన్నది తనిఖీ చేస్తున్నారు. వాహనాల ఇంజన్ కండిషన్ పరీక్షిస్తున్నారు. టైర్లు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? లేదా? అని చూస్తున్నారు. అదే సమయంలో డ్రైవర్లకు లైసెన్స్ లు ఉన్నాయా? లేవా? అన్నది చెక్ చేస్తున్నారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి మూడు బస్సులను సీజ్ చేసారు. ఇబ్రహీంపట్నం వద్ద కూడా విస్తృత తనిఖీలు నిర్వహించి కొన్ని బస్సులను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థుల రక్షణ కోసం రవాణా శాఖ అధికారులు చేపట్టిన ఈ డ్రైవ్ పట్ల కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నా చాలా మంది తల్లిదండ్రులు మాత్రం అసంతృప్తి వెలిబుచ్చుతున్నారు. తమలో చాలా మంది ఉద్యోగాలు చేస్తున్న నేపథ్యంలో తమ తమ పిల్లల కోసం స్కూల్ కాలేజీ బస్సులను మాట్లాడుకున్నట్టు చెబుతున్నారు. సంవత్సరానికి వేలకు వేలు ట్రాన్స్పోర్ట్ ఫీజులు కడుతున్నామంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తీరా విద్యా సంస్థలు మొదలయ్యాక తనిఖీలు చేపట్టి బస్సులను సీజ్ చెయ్యటం ఏంటని ప్రశ్నిస్తున్నారు .నిజంగా రవాణా శాఖ అధికారు లకు విద్యార్థిని, విద్యార్థుల భద్రతపై చిత్తశుద్ధి ఉండి ఉంటే వేసవి సెలవుల్లో ఫిట్నెస్ డ్రైవ్ చేపట్టి ఉండాల్సిందని తల్లిదండ్రులు అంటు న్నారు. అప్పుడు చేసి ఉన్నట్టయితే అధికారులు రోడ్ల మీదకు వచ్చే అవసరం కూడా ఉండేది కాదన్నారు. బస్సులన్నీ ఆయా విద్యా సంస్థల క్యాంపస్ లలో అందుబాటులో ఉండేవని అన్నారు. ఫిట్నెస్ తనిఖీలు కూడా సమగ్రంగా జరిగి ఉండేవని చెబుతున్నారు. అప్పుడు నిద్రపోయి విద్యా సంస్థలు మొదలయ్యాక స్పెషల్ డ్రైవ్ పేర హడావుడి చెయ్యటం ఏందో తమకు అర్థం కావటం లేదన్నారు. ఇప్పుడు బస్సులు సీజ్ చేస్తే స్కూళ్లు, కాలేజీలకు వెళ్లటానికి పిల్లలు.. వారిని దించి రావటానికి తల్లిదండ్రులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.

## కన్ఫ్యూజన్ లో పొంగులేటీ

**ఖమ్మం :**

అనుచరులకు, అయినవాళ్లకు శీనన్నగా ఆప్తుడు..రాజకీయాల్లో పొంగులేటిగా పరిచయస్తుడు.. పొలిటికల్ ఎనిమీస్‌కు అర్థంకాని మనిషి..ఎంత చనువున్నా..ఎవరితోనూ మనసులోమాట పంచుకోడు. ఆత్మీయ సమ్మేళనాలు ఎన్ని చేసినా ..అర్థబలం..అంగబలం పుష్కలంగా ఉన్నా..బయటకు మాత్రం సౌమ్యంగా కనిపించే నిగర్వి ప్రయాణం ఇప్పుడు ఎక్కడికి..ఆయన అడుగు పెట్టే పార్టీ ఏది. స్వతహాగా కాంట్రాక్టర్ అయిన పొంగులేటి వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై అభిమానంతో 2013 ఫిబ్రవరి 23న వైసీపీలో చేరారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అదే సంవత్సరం ఖమ్మం లోక్‌సభ నుంచి వైసీపీ తరఫున నిలబడి ఎంపీగా గెలిచారు. అయితే వైసీపీ ఏపీకి పరిమితం కావడంతో.. 2016 మే 3న సీఎం కేసీఆర్ పిలుపు మేరకు అప్పటి టీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో జరిగిన లోక్‌సభ ఎన్నికతో పాటు, ఎమ్మెల్సీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు.ఏడేళ్లుగా పార్టీలో విధేయతగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతుంటే..కేసీఆర్ తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే ఆరోపణతో 2023 జనవరి నుంచి అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌పై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనుచరులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. దీంతో పొంగులేటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ బీఆర్ఎస్ పెద్దలు.. ఏప్రిల్ 10న బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. అప్పటి నుంచీ పొంగులేటి ఏ పార్టీలో చేరతారని జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల్లో చర్చనీయాంశమైంది. దీంతో ఆయన పార్టీలో చేరే విషయంలో ఆయన ఇంకా కన్ఫ్యూజన్‌లోనే ఉన్నారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నారు. నిజానికి పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారనే టాక్ జోరుగా వినిపించింది. ఈ మేరకు పొంగులేటి తన నిర్ణయాన్ని ఇవాళ మీడియా ముఖంగా అధికారిక ప్రకటన చేస్తారనే ప్రచారం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఇటు ఖమ్మం, అటు హైదరాబాద్ మీడియాకు పొంగులేటి నుంచి ఆహ్వానం అందలేదు. కాంగ్రెస్‌లో చేరేందుకు దాదాపు ఖాయం అయినప్పటికీ తాను కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటే తనకు ఎదురయ్యే ఇబ్బందులను పొంగులేటిని డైలామాలో పడేసినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్‌లో చేరితే తన గెలుపు సులువే అయినా తన అనుచరులందరికీ టికెట్లు విషయంలో పేచీ ఏర్పడే అవకాశం ఉందని దాంతో పార్టీలో చేరేందుకు అగ్రనాయకత్వం ఓకే అన్నా స్టేట్ లీడర్లతో ఇబ్బందులు తప్పవని పొంగులేటి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ధైర్యంచేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నా ఒకవేళ హస్తం పార్టీ అంతిమంగా అధికారంలోకి రాకపోతే కేసీఆర్‌పై తాను చేసిన శపథం



అసంపూర్తిగానే ఉండిపోతుందనే అభిప్రాయం పొంగులేటిని ఆలోచనలో పడేసిందనే టాక్ వినిపిస్తోంది. ఇక బీజేపీలో చేరితే తనతో పాటు తన అనుచరుల విజయం సవాలుగా మారనుందని ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు.. ఎప్పుడైతే బీఆర్ఎస్ నుంచి బయటకొచ్చారో? అప్పటి నుంచి బీఆర్ఎస్‌కు చెక్ పెట్టడమే లక్ష్యంగా ఊహించని వ్యూహాలతో ముందుకెళుతున్నారు.కొంతకాలం కొత్త పార్టీ పెడతారని జోరుగా పీలర్స్ వచ్చాయి. ఆ తర్వాత కమలనాథులతో చర్చలు జరపడంతో..కాషాయ కండువా కప్పుకుంటారని ఊదరగొట్టారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరడం కన్ఫామ్ అంటున్నారు. కోమటిరెడ్డి కూడా అదే చెబుతున్నారు. కానీ పొంగులేటి మాత్రం తొణకడం లేదు. ఏమాట చెప్పడం లేదు. అసలు మనసులో ఏముందో ఎవరికీ అర్థం కావడం లేదు

## కొడంగల్ ఎమ్మెల్యేపై కేసు

**మహబూబ్ నగర్ :**

భూవివాదం కేసులో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై కేసు నమోదు అయింది. కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఇంద్రపాల్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిలింనగర్ పరిధిలోని ఉప్పరపల్లిలో ఓ స్థలం కొనుగోలు చేసేందుకు ఇంద్రపాల్ రెడ్డి ప్రయత్నించారు. అయితే మధ్యవర్తులుగా ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రాకేశ్?రెడ్డి అనే వ్యక్తి ఉన్నారు. ఇంద్రపాల్ కు మరో వ్యక్తితో కలిసి రూ.3.65 కోట్లకు భూమి విక్రయిస్తామన్నారు. ఇందుకోసం కమిషన్ ఇచ్చేందుకు ఇంద్రపాల్ అంగీకరించారు. స్థలం కొనుగోలులో విడతల వారీగా మొత్తం రూ.3.05 కోట్లు ఇచ్చారు. మిగిలిన రూ.60 లక్షల కోసం లోన్?కి అప్లై చేశానని, లోన్ రాగానే చెల్లిస్తానని ఇంద్రపాల్ చెప్పారు. మిగిలిన డబ్బు చెల్లించడంలో ఆలస్యం అయిందని ఎమ్మె?ల్యే అనుచరులు తనను గదిలో బంధించి టార్చర్ చేశారని ఇంద్రపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎమ్మె?ల్యే అనుచరులు తనను బెదిరిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఇంద్రపాల్ రెడ్డి ఆవేదన చెందారు. చివరకు కోర్టును ఆశ్రయించానన్నారు. కోర్టు ఆదేశాలతో బంజారాహిల్స్ పోలీసులు?ఎమ్మెల్యే పట్నం నరేందర్?రెడ్డి, రాకేశ్?రెడ్డిలపై పలు సెక్షన్ల కింద కేసు నమోద చేశారని తెలిపారు. అనంతరం ఈ కేసును ఫిలింనగర్?పోలీస్?స్టేషన్ కు బదిలీ చేసి, దర్యాప్తు ప్రారంభించారు. భూ వివాదంలో కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. 2018లో ఉప్పర్‌పల్లిలోని భూమి కొనుగోలు వ్యవహారంలో కేసు నమోదు చేశారు పోలీసులు.అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్... ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి)లోని సెక్షన్లు 342 (ఒక వ్యక్తిని తప్పుగా నిర్బంధించడం), 384 (దోపిడీ), 323 (ఉద్దేశపూర్వకంగా ఎవరికైనా హాని కలిగించడం లేదా బాధపెట్టడం), 506 ప్రకారం చట్టపరమైన చర్యలను ప్రారంభించాలని పోలీసులను ఆదేశించారు. ఇంద్రపాల్ రెడ్డి తన ఫిర్యాదులో ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపు సందేశాలు పంపారని, జూన్ 22, 2022న ఇంట్లో తాను సమయంలో ఇంటికి వెళ్లి తన భార్యను బెదిరించారని పేర్కొన్నారు. తనను ఎమ్మెల్యే నివాసానికి రావాలని ఒత్తిడి చేశారని తెలిపారు. క్రైం నంబర్ 544/2023 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కేసును సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నవీన్‌రెడ్డికి అప్పగించి విచారణ జరుపుతున్నారు. భూమి కొనుగోలులో ఎమ్మెల్యే బాధితుడిని బలవంతం చేశారని, తప్పుడు వాగ్దానాలు చేసి ఆర్థికంగా నష్టపోయేలా చేశారని ఆరోపణలు వచ్చాయి.

## కాంగ్రెస్‌లోకే పొంగులేటి, జూపల్లి

**రేపే ప్రకటన ?**

**ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కూడా!**

**రేపు ప్రెస్‌మీట్‌లో ప్రకటించనున్న నేతలు**

**అమిత్‌షా ఖమ్మం టూర్‌కు ఒకరోజు ముందే..బీజేపీకి నిరాశ..**

**కాంగ్రెస్ పార్టీలో జోష్ఖమ్మం అసెంబ్లీ బరిలోకి పొంగులేటి?**

**హైదరాబాద్**

బీఆర్ఎస్ బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారైంది. వీరికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కూడా జత కలవనున్నారు. వీరు ముగ్గురూ కలిసి బుధవారమే హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి కాంగ్రెస్‌లో తమ చేరిక విషయాన్ని ప్రకటించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా బీఆర్ఎ?సను వీడాల్సివచ్చిన పరిస్థితులు, తాము ఎదుర్కొన్న ఇబ్బందులతోపాటు తమ భవిష్యత్తుపై నిర్ణయాన్ని కూడా ప్రకటిస్తారని తెలిసింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఖమ్మం జిల్లా పర్యటనకు సరిగ్గా ఒకరోజు ముందే కాంగ్రె?సలో చేరికకు సంబంధించి వీరు ప్రకటన చేయనుండడం గమనార్హం. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాకే చెందిన నేత కావడం, ఖమ్మంలో అమిత్‌షా సభకు ముందురోజే తన నిర్ణయాన్ని వెల్లడించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలు నియోజకవర్గాల నేతలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా పొంగులేటితోపాటు కాంగ్రెస్‌లో



చేరనున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో పొంగులేటి.. కాంగ్రెస్ తరపున ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.పొంగులేటి శ్రీనివాసరెడ్డి చాలా కాలంగా బీఆర్ఎస్ అధిష్ఠానంపై అసంతృప్తితో ఉన్నారు. పార్టీపై బహిరంగంగానే విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఒకదశలో అధిష్ఠానం ఆయనతో మాట్లాడినా.. పార్టీలో ఉండేందుకు ఇష్టపడలేదని సమాచారం. దీంతో సీఎం కేసీఆర్ ఒక సందర్భంలో, "పొంగులేటి పోతాడు.. వదిలేయండి" అని అంతర్గత సమావేశంలో వ్యాఖ్యానించారు. అయితే పొంగులేటి ఒంటరిగా కాకుండా.. జిల్లాలోని తన అనుచర గణాన్ని వెంట తీసుకొని మరీ పార్టీని వీడుతుండడమే కీలకంగా మారింది. ఈ మేరకు ఆయన గత కొన్నినెలలుగా నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ వచ్చారు. ఆ సమావేశాల్లో తన భవిష్యత్తు రాజకీయ వ్యూహంపై కూడా చర్చించారు. తొలుత బీజేపీలో చేరాలని పొంగులేటి భావించినా.. ఇందుకు ఆయన అనుచరుల నుంచి పూర్తి మద్దతు రాలేదు. దీంతో ఆయన పలు దఫాలుగా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ నేతలతో సమావేశమై చర్చలు జరిపారు. బీజేపీ చే రికల కమిటీ కన్వీనర్ ఈటల రాజేందర్‌తో, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డితో కూడా ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. కానీ, ఆ పార్టీ నుంచి తగిన భరోసా రాలేదన్నది సమాచారం. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో అయితేనే బాగుంటుందనే ఆలోచనకు వచ్చినట్లు తెలిసింది.ఒకరు ఇద్దరై.. ఆ తర్వాత ముగ్గురైబీఆర్ఎస్ అధిష్ఠానం పట్ల అసంతృప్తిని తొలుత పొంగులేటి ఒక్కరే ప్రకటించగా.. నెల రోజుల క్రితం ఆయనకు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు తోడయ్యారు. జూపల్లి కలిశాక తాము ఎటువైపు వెళ్లాలన్నదానిపై ఇద్దరి మధ్య అంతర్గత సమావేశాలు జరిగాయి. అదే సమయంలో ఇద్దరూ కలిసి పలువురు నేతలతో రహస్యంగా సమావేశాలు నిర్వహించారు. వారం రోజుల క్రితం వీరికి బీఆర్ఎ?సకే చెందిన ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి జత కలిశారు. దీంతో ముగ్గురూ కలిసి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవితో చర్చలు జరిపారు. ఈ 14న సంయుక్తంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురు నేతలు కాంగ్రె?సలోకి వెళ్లడమనేది అధికార బీఆర్ఎ?సకే కాకుండా బీజేపీకి కూడా నిరాశ కలిగిస్తోందని అంటున్నారు. కాంగ్రెస్ నేతలు మాత్రం ఈ పరిణామం భవిష్యత్తులో తమకు బూస్ట్‌గా ఉపకరిస్తుందని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సోమవారం సీఎం కేసీఆర్ గద్వాల జోగుళాంబ జిల్లాలో జరిపిన పర్యటనలో పాల్గొని ఆశ్చర్యపరిచారు. కేసీఆర్ వెంట పర్యటన ఆసాంతం ఉండడంతోపాటు గద్వాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలోనూ పాల్గొన్నారు. సభావేదికపై బీఆర్ఎస్ నేతలతో కలిసి కూర్చున్నారు. దీంతో ఆయన నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూత


**హైదరాబాద్ :**



మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి కన్నుమూశారు. గచ్చిబౌలి ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ రోజు తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో దయాకర్ రెడ్డి తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా కాన్సర్ వ్యాధితో దయాకర్ రెడ్డి బాధ పడుతున్నారు. మూడుసార్లు టీడీపీ తరపున కొత్తకోట దయాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అమరచింత నుంచి రెండుసార్లు మక్తల్ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి గాను దయాకర్ రెడ్డి పనిచేశారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి మృతి పట్ల మంత్రి సింగిరెడ్డి నిరంజన్?రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దయాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. దయాకర్ రెడ్డి మృతిపై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు. దయాకర్ రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దయాకర్‌రెడ్డి మృతి పట్ల తెలంగాణా టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసారు. దయాకర్‌రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు

## చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం

**కరీంనగర్**



కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్ లు ఢీకొనడం తో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతులు నవీన్,మహేష్. చొప్పదండి, చాకుంట గ్రామాలకి చెందినవారు. ఘటనలో మరో ముగ్గరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పాలకుర్తి చరణ్ పరిస్థితి విషమంగా వుంది.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆత్మహత్య

**కామారెడ్డి**



కుటుంబ కలహాలతో ఒక ఆటవీ శాఖ అధికారి ఆత్మహత్య చేసుకున్నాడు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వెంకట స్వామి ఈ నెల 10 న పురుగుల మందు తాగాడు. తరువాత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత కొంత కాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. వెంకటస్వామి ఆత్మహత్య కు భార్య సరిత, బామ్మర్ది రజినీకాంత్ కారణమంటూ పోలీస్ స్టేషన్ లో తల్లి లక్ష్మి ఫిర్యాదు చేసింది.

## స్కూలు బస్సుల తనిఖీలు

**యాదాద్రి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతోటి రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. 18 బస్సులను పట్టుకున్నారు. అందులో రెండు బస్సులను సీజ్ చేయడం జరిగింది. మిగతా బస్సులకు సంబంధించిన ధృవీకరన పత్రాలను చెక్ చేస్తున్నారు. భువనగిరి చౌటుప్పల్ పోచంపల్లి ఆలేరు యాదగిరిగుట్ట ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. స్కూల్ విద్యార్థుల్ని తీసుకెళ్లి స్కూల్ బస్సులను పట్టుకోవడం జరిగింది. సరైన నిబంధనల ప్రకారం లేని బస్సులను సీజ్ చేశారు. స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి అని రవాణాశాఖ అధికారులు అంటున్నారు.


## గుడిసెల తొలగింపు -ఉద్రిక్తత

**మహబూబాబాద్**

మహబూబాబాద్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో 255/1 సర్వే.నెంబర్ ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు సీబీ ల సహాయం, పోలీసు బలగాల తో తొలగించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో గుడిసె వాసులు వాగ్వివాదానికి దిగారు. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు ఇక్కడి వెనుతిరిగి పోవాలంటూ గుడిసేవాసులు ఆందోళన కు దిగారు. వారిని పోలీసులు బలవంతంగా పోలీసులు నెట్టివేసి, గుడిసెలను తొలగించారు.

## దంపతుల ఆత్మహత్య





**మేడ్చల్**

రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ జి కే కాలనీలో భార్య భర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. వ్యక్తిగత, కుటుంబ సమస్యలతో ఇద్దరూ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు అని కీసర పోలీసులు తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.
సోమవారం అర్ధ రాత్రి ఘటన జరిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## స్టీల్ ప్లాంట్ గురించి అమిత్ షా మాట్లాడలేదు

**విశాఖపట్నం**

విశాఖకు వచ్చి పెద్ద సమ స్యగా ఉన్న స్టీల్ ప్లాంట్ అంశం గురించి అమిత్ షా ఎందుకు మాట్లాడలే దని బీజేపీని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. కేంద్రం ఏపీకి ప్రత్యేకంగా ఏమిచ్చిం దో చెప్పాలని డిమాండ్ చేశారు. జేపీ నడ్డా,అమిత్ షా ఏపీకి వచ్చి ప్రభుత్వా న్ని విమర్శించడంపై ఆయన మండిపడ్డారు.అమిత్ షా వ్యాఖ్యలతో బీజేపీ, వైసీపీ మధ్య చెలిమి లేదని అంద రికి అర్థమైందన్నారు. వైసీపీకి ఏ పార్టీపై ఆధారపడన వసరం లేదన్నారు. కేంద్రం ఎంతో దయతో రాష్ట్రానికి పథకాలు ఇస్తున్నట్లు అమిత్ షా చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. రాష్ట్రం చెల్లించే పన్నుల వాటా నుంచే కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. పోలవరం విషయం లోనూ కేంద్రం సాయం చేయడం లేదని మంత్రి అమర్ నాథ్ వ్యాఖ్యానించారు.

# అజీజ్ తో కోటంరెడ్డి చర్చలు

**నెల్లూరు :**

నెల్లూరు రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నెల్లూరు జిల్లాలో వైసీపీ బహిష్కృత ముగ్గురు ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా టీడీపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నిన్న మొన్నటి వరకు ఉప్పునిప్పుగా ఉన్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ అబ్దుల్ అజీజ్ ఇప్పుడు ఒక్కటయ్యారు. అబ్దుల్ అజీజ్ ని కోటంరెడ్డి పరామర్శించడంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదిరినట్టేనని తెలుస్తోంది. అబ్దుల్ అజీజ్ రాజకీం వైసీపీనుంచే మొదలైంది. గతంలో ఆయన వైసీపీ తరపున నెల్లూరు నగర మేయర్ గా ఎంపికయ్యారు. ఆయన విజయంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ పాత్ర చాలా ఎక్కువ. అయితే గెలిచీ గెలవగానే అజీజ్ ప్లేటు ఫిరాయించారు. టీడీపీలోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఎమ్మెల్యేలు అనిల్, కోటంరెడ్డి.. అజీజ్ తో విభేదించారు. పార్టీ మారిన నాయకుడంటూ చాలాసార్లు దెప్పిపొడిచారు. కాలక్రమంలో ఇప్పుడు కోటంరెడ్డి కూడా వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చారు. అయితే టీడీపీ రూరల్ టికెట్ విషయంలో వీరిద్దరి మధ్య పోటీ ఉంది. కోటంరెడ్డిని టీడీపీలో చేర్చుకోవద్దంటూ అజీజ్ వర్గం గొడవ చేస్తోంది కూడా. కానీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి నెల్లూరు రూరల్ టీడీపీ టికెట్ ఖాయమంటూ ఇటీవల సంకేతాలు వెలువడ్డాయి. దీంతో అజీజ్ అనివార్యంగా పోటీనుంచి తప్పుకోవాల్సి వస్తోంది. ఈ దశలో వీరిద్దరూ చేతులు కలపడం టీడీపీ వర్గాల్లో సంతోషం నింపింది. అనారోగ్య కారణంగా నెల్లూరు నగరంలోని హరనాథపురం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీఇన్ చార్జి అబ్దుల్ అజీజ్ ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రం లోకి రావాలని ఆకాంక్షించారు. అబ్దుల్ అజీజ్ టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా, రూరల్ టీడీపీ ఇన్ చార్జ్ గా ఉండడం, వైసీపీ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉండటంతో వీరి మధ్య కొంతకాలం మాటలు కూడా కరువైన పరిస్థితి. అయితే ఇటీవల రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధికార వైసీపీకి దూరంగా జరిగి తెలుగుదేశం పార్టీలో చేరబోతున్న నేపథ్యంలో ఇద్దరి కలయిక అనివార్యమైంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గట్టిపోటీ ఎదురైనా, శ్రీధర్ రెడ్డి చివరకు విజేతగా నిలిచారు. ఆ తర్వాత ఆయన టీడీపీకి దగ్గరవడంతో వైసీపీ క్రమంగా బలహీనపడింది. రూరల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లలో మెజార్టీ వర్గం కోటంరెడ్డికి సన్నిహితంగా ఉంటోంది. కొంతమంది ఎంపీ ఆదాల వైపు వెళ్లినా ఎన్నికలనాటికి కోటంరెడ్డి దగ్గరకు వచ్చేస్తారని తెలుస్తోంది. ఈ దశలో 2024 ఎన్నికలనాటికి నెల్లూరు రూరల్ లో టీడీపీ మరింత బలోపేతమవుతుందని అర్థమవుతోంది. శత్రువులుగా ఉన్న కోటంరెడ్డి, అబ్దుల్ అజీజ్ కూడా ఒక్కటవడంతో నెల్లూరు రూరల్ లో టీడీపీ విజయం ఖాయమని అంటున్నారు. నెల్లూరు రూరల్ టికెట్ కోటంరెడ్డికి ఇస్తే, అసంతృప్త అజీజ్ ని అధిష్టానం ఎలా బుజ్జగిస్తుందో చూడాలి.

# విద్యుత్ ఉత్పత్తిలో జెన్ కో ముందడుగు

**విజయవాడ :**

విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్ కో మరో ముందడుగు వేసింది. ఎన్టీటీపీఎస్ లో 800 మెగావాట్ల 8వ యూనిట్ విజయవంతంగా గ్రిడ్ కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రజలకు నిరంతరం నాణ్యమైన, తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను సరఫరా చేయాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ మరో ముందడుగు వేసింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్లో స్టేజ్–5 కింద 800 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించిన 8వ యూనిట్‌ను విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేసినట్లు జెన్ కో అధికారులు తెలిపారు. ఈ యూనిట్ బాయిలర్ సూపర్ క్రిటికల్ సాంకేతికత, శక్తి సామర్థ్య టర్బైన్, జనరేటర్‌తో 80 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. నీటిని ఆదా చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. యూనిట్‌ను పూర్తి లోడ్‌తో నడపడానికి రోజుకు దాదాపు 9500 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరమవుతుంది. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే బూడిద వృథా అవ్వకుండా వంద శాతం వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నెల్లూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లో కూడా 800 మెగావాట్ల యూనిట్–3 వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించారు. ఎన్‌టీటీపీఎస్‌లో కొత్త యూనిట్ ట్రయల్ ఆపరేషన్‌తో ఏపీ జెన్‌కో థర్మల్ ఇన్‌స్టాల్డ్ సామర్థ్యం 8,789 మెగావాట్లకు చేరుకుంది. ఇటీవల కాలంలో జాతీయ స్థాయిలో రెండు 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్లు ఏపీలోనే ప్రారంభమవ్వడం విశేషమని జెన్ కో అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర గ్రిడ్‌కు ఏపీ జెన్‌కో రోజూ 102 నుంచి 105 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. ఇది మొత్తం వినియోగంలో దాదాపు 40 నుంచి 45 శాతంగా ఉందన్నారు.ఈ కొత్త యూనిట్ వాణిజ్య ఉత్పత్తిని వచ్చే నెల చివరికల్లా మొదలయ్యేలా చూడాలని ఏపీ జెన్‌కో, బీహెచ్ఈఎల్, బీజీఆర్ ప్రతినిధులకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. గ్రిడ్ అనుసంధానం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు నిల్వలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన విద్యుత్ ఉత్పత్తిని సాధించాలన్నారు. విద్యుత్ రంగానికి సీఎం వైఎస్ జగన్, ఇంధన శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని వివరించారు. అత్యుత్తమ విధానాలు అవలంబించడానికి, కర్బన ఉద్గారాలు తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఏపీ జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో, అత్యధిక ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ నిర్వహణలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# జగ్గారెడ్డి... రిటైర్మెంటేనా...

**మెదక్ :**



తెలంగాణ కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఏదో ఒక కార్యక్రమంతోనో, మాటలతోనో వార్తల్లో ఉండే నాయకుడు జగ్గారెడ్డి. ఎందుకో.. గత కొన్ని నెలలుగా మ్యూట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారాయన. మాటలే కాదు.. ఆయన ఎవరికీ కనిపించడం కూడా లేదట. ఎందుకన్నది ఎవరికీ తెలియడం లేదట. అందుకే ఆ మౌనానికి అర్థాలు, నానార్థాలు, విపరీతార్థాలు వెదికే పనిలో ఉన్నారట గాంధీభవన్‌లో కొందరు. చాలా రోజుల నుంచి మౌనముద్రలో ఉన్నారు టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. అడపా దడపా నోరు తెరిచినా? నైరాశ్యపు మాటలు తప్ప మునుపటిలా ఉరుములు, మెరుపులు ఉండటం లేదు. రాహుల్ గాంధీ పాదయాత్రకు ముందు కూడా చాలా రోజులు ఇలాగే గాయబ్ అయ్యారు జగ్గారెడ్డి. దీంతో ఆయన ఏం చేస్తారు? ఏం చేయబోతున్నారన్న చర్చ జరిగింది.రాహుల్ పాదయాత్రలో రీ ఎంట్రీ ఇచ్చిన జగ్గారెడ్డి ఆ తర్వాత కూడా కామ్‌గానే ఉన్నారు. అలా ఎందుకంటే? చేసే వాళ్ళని చేయనివ్వండి.. నేను మాట్లాడితే నష్టమంటున్నారట.. పైగా కోవర్టులంటున్నారని అసహనంగా ఉన్నట్టు తెలిసింది. పార్టీ కోసం ఎవ్వరూ మాట్లాడని రోజుల్లో కూడా? కేసీఆర్‌కి వ్యతిరేకంగా తాను కార్యక్రమాలు నిర్వహించానని, ఆ సేవల్ని గుర్తించకుండా సింపుల్‌గా కోవర్ట్ ముద్ర వేస్తుంటే ఏం చేయాలని సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట జగ్గారెడ్డి. జరుగుతున్న తప్పుల్ని సరిదిద్దుకోవడం మానేసి.. పార్టీ మంచి కోసం మాట్లాడే వాళ్ళ మీద ముద్రలు వేసుకుంటూ పోతే నష్టం ఎవరికని అడుగుతున్న జగ్గారెడ్డికి?. ఇప్పుడు కొత్తగా అధిష్టానం కూడా తనను లైట్ తీసుకుంటోందా అన్న అనుమానం కలుగుతోందట.తాను.. ఎందుకు యాక్టివ్‌గా లేనో తెలుసుకోవాలన్న విషయాన్ని మర్చిపోయారంటూ అసహనంతో రగిలిపోతున్నారట జగ్గారెడ్డి. పీఏసీ మీటింగ్‌లు, పార్టీ సభలు, సమావేశాల్లో హడావిడి చేసే లీడర్ ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారన్న పట్టింపే నాయకత్వానికి లేదా అన్న ప్రశ్నలు గాంధీభవన్‌లో వినిపిస్తున్నాయట. ఓ వైపు ఎన్నికలు దగ్గర పడుతుంటే.. అందర్నీ కలుపుకోవాల్సింది పోయి.. జగ్గారెడ్డిని ఇలా వదిలేస్తారా అన్న చర్చ సైతం జరుగుతోందట. అంతకు ముందు ఒకటి రెండుసార్లు ఇన్చార్జ్ థాక్రేని కలిసి పార్టీని ఎన్నికలకు సిద్ధం చేసే అంశాలపై చర్చించారట జగ్గారెడ్డి . గ్రేటర్ హైదరాబాద్‌లో బలహీనంగా ఉన్నామని, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు ఇన్చార్జ్‌లను కూడా నియమించకపోవడం లాంటి అంశాలను చర్చించారట. కానీ.. ఆ తర్వాత తన సూచనలపై చర్చ జరగడం గానీ, వాటికి సంబంధించి చర్యలు తీసుకోకపోవడంగానీ..లేకపోవడంతో తీవ్రంగా రగిలిపోతున్నారట జగ్గారెడ్డి. అది నియోజకవర్గ సమస్య అయినా.. పార్టీ సమస్య అయినా.. ఘాటుగా స్పందించే అలవాటున్న పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనం దేనికి సంకేతమన్న చర్చ టి కాంగ్రెస్‌లో జరుగుతోంది. అందర్నీ కలిపి పని చేయించాలన్న కర్ణాటక ఫార్ములానే తెంలగాణలో కూడా అమలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ అధిష్టానం ఈ వ్యవహారాన్ని ఎలా డీల్ చేస్తుందో చూడాలి.

## కుక్కల దాడిలో 40 గొర్రెలు మృతి

**అన్నమయ్య**

కుక్కల దాడిలో నలభై గొర్రెలు మృతి చెందిన ఘటన బి.కొత్తకోట మండలం బడికాయల పల్లి గ్రామంలో జరిగింది. సోమవారంర్ధరాత్రి ప్రాంతంలో రైతు పసుపులేటి వెంకటరమణ కు చెందిన గొర్రెల పాకలో ఉంచిన సుమారు 40 గొర్రెల పై కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి తిన్నాయి. ఉదయం 6 గంటల సమయంలో గమనించిన రైతు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడు. అయినా అధికారులు పట్టించుకోలేదని అన్నాడు.
మాకు ఇంకేం పని లేదా అంటూ ఉన్నతాధికారులు చెప్తే తప్ప మేము ఎక్కడికి రాము అంటూ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ దురుసుగా మాట్లాడినట్లు అరోపించాడు. సమయానికి పశు వైద్య అధికారులు స్పందించి ఉంటే మా గొర్రెలు కొన్నయినా బతికేయంటూ రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. చనిపోయిన గొర్రెల సుమారు రెండున్నర లక్షల వరకు ఉందని తెలిపిన రైతు ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## వీడిన బాలుడి మృతి మిస్టరీ

**పెందుర్తి**

పెందుర్తి ఎస్ఆర్ పురం లో మొన్న జరిగిన బాలుడు అనుమానాస్పద మృతి మిస్టరీ వీడింది. అసలు బాలుడి మరణానికి కారణం ఎస్ఆర్ పురంలో లెండి వనంలో ఉన్న సిమ్మింగ్ పూల్ లో బాలుడు పడి మృతి చెందాడు. ఆ విషయం తెలిసిన స్విమ్మింగ్ పూల్ వాచ్మెన్ బాలుడిని సంఘటన జరిగిన స్థలం నుండి గుట్టు చప్పుడు కాకుండా తీసుకువచ్చి గ్రామంలో గల లారీ యాడ్ లో వదిలేసి వెళ్లిపోయాడు. ఈ విషయం తెలిసిన మృతుడు సాయి తల్లిదండ్రులు గ్రామస్తులు ఫిర్యాదు చేయడానికి పెందుర్తి పోలీస్ స్టేషన్ కి చేరుకున్నారు.

## పోలీసు జీపును ఎత్తుకుపోయిన దొంగ

**చిత్తూరు**

ఓ దొంగ పట్టపగలు.. సాక్షాత్తు పోలీస్ స్టేషన్ బయట ఉన్న పోలీసు జీపును ఎత్తుకుపోయాడు. వన్‌టౌన్ స్టేషన్‌కు చెందిన రక్షక్ వాహనం సోమవారం మధ్యాహ్నం చోరీకి గురైంది. అది ఎప్పుడూ స్టేషన్ బయటే ఉంటుంది. సోమవారం తాళం కూడా వేయలేదు. దీన్ని గమనించి అరగంటపాటు అక్కడే తచ్చాడిన ఓ యువకుడు అటూఇటూ చూసి జీపు ఎక్కి సులభంగా స్టార్ట్ చేసి.. దర్జాగా ఎత్తుకెళ్లిపోయాడు. పోలీసు జీపు కావడంతో సరిహద్దుల్లో ఎవరూ ఆపలేదు. వాహనం మాయమైన విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన పోలీసులు కంగుతిని సీసీ ఫుటేజీ చూసి తమిళనాడు వైపు తీసుకువెళ్లినట్లు గుర్తించి అక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు దిండివనం ప్రాంతంలో అటకాయించి సదరు జీపు సహా దొంగను పట్టుకున్నారు. దీంతో చిత్తూరు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆటో భీభత్సం..ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

**గుంటూరు**



గుంటూరు నగరం కొత్తపేట శివాలయం వద్ద ఆటో భీభత్సం సృష్టించింది. ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కొత్తపేట శివాలయం అహల్యా నర్సింగ్ హోమ్ వీధిలో ఘటన జరిగింది. వేగంగా ప్రయాణిస్తూ పాదచారులు, వాహన చోదకుల్ని గుద్దుకుంటూ ఆటో వెళ్ళింది. దాంతో జనాలు వెంట పడి ఆటోను ఆపివేసారు. ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ఘటనకి కారణంగా తెలుస్తుంది. ఇద్దరు మహిళలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆటోతో పాటూ డ్రైవర్ ని ట్రాఫిక్ పోలీసులు స్టేషన్ కి తరలించారు.

## అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలి

**గద్వాల**

అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.మంగళవారం గద్వాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 369 మంది మలిదశలో 1200 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. మానవత దృక్పథంతో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్ ప్రకటించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేయాలని కోరారు.అమరవీరుల కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఉద్యోగం కల్పించాలని సీఎం కెసిఆర్ ను కోరారు

## ఇసుక అక్రమ తరలింపు..నలుగురు అరెస్టు

**నరసాపురం**

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ పెరుగు లంక భూమి నుండి నరసాపురం జగనన్న కాలనీకు వెళ్ళవలసిన మట్టి లారీ ను అక్రమంగా మేడపాడు ఇటుక బట్టికి తరలించిన కేసులో నలుగురు వ్యక్తుల అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు నరసాపురం డిఎస్పీ రవి మనోహరాచారి. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ హౌసింగ్ డి ఇ ఫిర్యాదు మేరకు ప్రభుత్వం జగన్న కాలనీల పూడిక కు తరలిస్తున్న మట్టిని అక్రమంగా బయటకు తరలించి సొమ్ము చేసుకుంటున్న మైత్రిన్నాథ్ కంపెనీ గుమస్తాలు రమేష్,సాయిబాబు,లారీ బ్రోకర్ మహేష్,లారీ డ్రైవర్ శ్రీనివాసు ను అరెస్ట్ చేశామని డిఎస్పీ తెలిపారు

# తిరుపతి నుంచి పోటీకి దిగుతున్న సప్తగిరి..?

**విజయవాడ :**

ప్రముఖ సినీనటుడు, స్టార్ కమెడియన్ సప్తగిరి కీలక ప్రకటన చేశారు. సినీ ఇండస్ట్రీలో సక్సస్ అయిన సప్తగిరి ఇక రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే టీడీపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు.. చిత్తూరు లోక్ సభ లేదా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు సప్తగిరి ప్రకటించారు. చిత్తూరు జిల్లాకు చెందిన తాను ఐరాల ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించినట్లు వెల్లడించారు. బంగారుపాళ్యం, పుంగనూరులో తన విద్యాభ్యాసం జరిగిందని గుర్తు చేశారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నట్లు వెల్లడించారు. పేదల కష్టాలు తనకు తెలుసునని.. పేదలకు సేవ చేయడానికి ఏ చిన్న అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకుని తన వంతు సేవ చేస్తానని సప్తగిరి ప్రకటించారు. ఇప్పటికే తనను టీడీపీలో చేరాలంటూ ఆఫర్లు వచ్చినట్లు చెప్పుకొచ్చారు. మరో 10,15 రోజుల్లో రాజకీయ ఆరంగేట్రంపై క్లారిటీ ఇస్తానని నటుడు సప్తగిరి వెల్లడించారు. తెలుగుదేశం పార్టీలో చేరిన తర్వాత పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్‌లు ఏది ఆశిస్తే అది చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు నటుడు సప్తగిరి తెలిపారు. టీడీపీ అధికారంలో రావడానికి తన వంతు కృషి చేస్తానని పార్టీ ఆదేశిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొంటానని వెల్లడించారు. టీడీపీ అధినేత చంద్రబాబు డెవలప్‌మెంట్‌ను అందరూ చూశారని.. ప్రస్తుతం చంద్రబాబు అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరం అని చెప్పుకొచ్చారు. నిజాయితీతో సినిమా రంగంలో అవకాశాలను దక్కించుకోగలిగానని అలాగే రాజకీయాల్లో కూడా మంచి పేరు తెచ్చుకుంటానని చెప్పుకొచ్చారు. సినిమా వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని అంతేకాదు సినిమాల్లో నటించడం వల్లే రాజకీయంగా అవకాశాలు వచ్చాయి అని నటుడు సప్తగిరి తెలిపారు. రాజకీయాల్లోకి వచ్చినా సినిమాలను వదిలేది లేదని సప్తగిరి తెలిపారు. ఇకపోతే సప్తగిరి కమెడియన్‌గా సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. బొమ్మరిల్లు, పరుగు, కందిరీగ, దరువు, గబ్బర్ సింగ్, జులాయి, ప్రేమ కథా చిత్రమ్, లవర్స్, రాజు గారి గది, ఎక్స్ ప్రెస్ రాజా, క్రాక్, వాల్తేరు వీరయ్య వంటి సినిమాల్లో నటించారు. అలాగే సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్ఎల్బీ సినిమాల్లో హీరోగానూ నటించి తెలుగు ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.

# ఆర్మూర్ కాంగ్రెస్ నేతల తలోదారి

**నిజామాబాద్ :**

నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ లో ఇప్పుడు మూడు ముక్కలాట నడుస్తోంది. ఒకప్పుడు డీఎస్ లాంటి నేతలు ఏక ఛత్రాధిపత్యం వహించిన ఈ నియోజకవర్గం.. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉండేది. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.. టికెట్ కోసం పోటా పోటీ రాజకీయాలతో పాటు, సయన్వయ లోపం ముగ్గురు కాంగ్రెస్ లీడర్లను దూరం చేస్తోంది..కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ గా ఉన్నా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ఇప్పుడు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారుతున్నాయనేది టాక్. నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ కు పట్టుంది? మైనారిటీలతో పాటు బీసీలలో పార్టీ క్యాడర్ బలంగా ఉంది. దీంతో అధిష్టానం బీసి నేతకు టికెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉందట? ఆ విషయం తెలిసిన ముగ్గురు బీసీ లీడర్లు ఎవరి గ్రూప్ వాళ్లు చేసుకొని రాజకీయం చేస్తున్నారు?దీంతో పార్టీకి నష్టం అని నెత్తి నోరు కొట్టుకుంటున్నా ఎవరూ వినడం లేదన్నటి కేడర్ మాట.నిజామాబాద్ అర్బన్ లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేశ వేణు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ ముగ్గురూ బీసీ సామజిక వర్గం. వారే ?వీరిలో మహేష్ కుమార్ గౌడ్ గతంలో ఇక్కడి నుంచి పోటి చేసి ఓడిపోయారు. మాజీ మేయర్ సంజయ్ కాంగ్రెస్‌లోకి రీఎంట్రీ ఇవ్వడంతో మహేష్ యాక్టివ్ అయ్యారు. అర్బన్ సీటు తనదే అంటూ ప్రచారం మొదలు పెట్టారు ఈ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్. సంజయ్ సైతం అర్బన్ సీటుపై ఉడుంపట్టు పడుతున్నట్టు సమాచారం.బీసీ వార్ లో టికెట్ సంజయ్ కి, తనకి కాకుంటే ఇంకో పేరును ప్రప్రోజ్ చేసారట. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్? సిటీ ప్రెసిడెంట్ గా ఉన్నా కేశ వేణు అయితే తమకు ఎలాంటి.. ఇబ్బంది ఉండదని ప్రపోజల్ పెట్టినట్టు తెలుస్తోంది?వేణుకు డీఎస్ ఫ్యామిలితో పాటు.. మహేష్‌తో సంబంధాలు ఉండటంతో ప్లస్ అవుతుందని లెక్క లేస్తున్నారు? జిల్లా కాంగ్రెస్ పార్టీ.. కూడా కేశ వేణు పేరును ప్రతిపాదించిందట. .మహేష్ కుమార్ గౌడ్ ఆర్మూరు నుండి పోటి చేసే ఆలోచనలో ఉండటంతో నిజామాబాద్ అర్బన్ లో సంజయ్ తో పడక కేశ వేణును సపోర్ట్ చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఇప్పటికే క్యాడర్ కు మహేష్ కుమార్ గౌడ్ సిగ్నల్స్ ఇచ్చేసారట?మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ధర్మపురి సంజయ్ ను ఎంకరేజ్ చేస్తుంటే? మహేష్ మాత్రం కేశ వేణు కు అన్ కండిషనల్ సపోర్ట్ ఇస్తున్నారట.మొత్తానికి క్యాడర్ లో కన్ ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్న ఈ సమస్యతొందరగా సమసి పోవాలని? ముగ్గురు కలిసివేదిక పంచుకుంటే చూడాలని ముచ్చట పడుతున్నారట కాంగ్రెస్ కార్యకర్తలు.

# విజయనగరంలో కాల్ మనీ కలకలం

**విజయనగరం :**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేకెత్తించిన కాల్ మనీ కేసులు మరోసారి తెరమీదకు వచ్చాయి. గతంలో విజయవాడలో కలకలం రేపిన ఈ కేసులు ఇప్పుడు మాత్రం విజయనగరంలో తాజాగా బయట పడ్డాయి. విజయనగరం జిల్లాలోని జామి మండల కేంద్రానికి చెందిన చుక్కా వెంకట రావు అలియాస్ బస్సన్న తమను వేధిస్తున్నాడంటూ జిల్లా ఎస్పీ స్పందనలో చుక్కా మహాలక్ష్మి, పొట్నూరు భవాని అనే ఇద్దరు మహిళా బాధితులు ఫిర్యాదు చేశారు. జామి మండల కేంద్రంలో చుక్కా వెంకట్రావు చిట్టీల నిర్వహించే వాడని ఈ క్రమంలో తమ నుంచి అక్రమంగా లక్షలకు లక్షల వసూలు చేశాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అతన్ని చిట్టీల డబ్బులు తిరిగి ఇమ్మంటే ఇంకా వడ్డీ కట్టాల్సి ఉందని, అది కట్టలేని పక్షంలో తమను పడుకోమని వేధిస్తున్నాడని, తమను కులం పేరుతో బూతులు తిడుతున్నారు అని స్పందనలో ఫిర్యాదు చేశారు.చుక్కా వెంకట్రావు వద్ద 14 లక్షల రూపాయలకు 3 చిట్టీలు కట్టామని, ప్రతీ నెలా చిట్టీల కోసం కట్టాల్సిన డబ్బులు లేటయిపోయిందని చుక్కా వెంకట్రావు ఫెనాల్టీలు వేసి వసూలు చేసేవాడని పేర్కొన్నారు. అలా ఫెనాల్టీల రూపంలో మరో 6 లక్షలు, వడ్డీల రూపంలో మరో 9 లక్షలు చుక్కా వెంకట్రావు కట్టించుకున్నట్టు పేర్కొన్నారు. అలా 14 లక్షల చిట్టీల కోసం పొట్నూరు భవాని నుండి ఇప్పటివరకు 29 లక్షలు వెంకట్రావు వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఇప్పుడు మరో 6 లక్షలు కట్టాల్సి ఉందని, లేని పక్షంలో తనతో పడుకోవాంటూ వేధిస్తున్నాడని పొట్నూరు భవాని అనే మహిళ ఫిర్యాదులో పేర్కొంది. మరోపక్క చుక్కా మహాలక్ష్మి వెంకట్రావు వద్ద లక్షా 70 వేల రూపాయలు అప్పు తీసుకుని, 3 లక్షల రూపాయల చొప్పున మూడు చిట్టీలు కట్టింది.తీసుకున్న అప్పు, దాని వడ్డీలు, చిట్టీలకు ఫెనాల్టీలు, వడ్డీలు కలిపి నుండి ఇప్పటి వరకు చుక్కా మహాలక్ష్మి నుంచి 18 నుంచి 20 లక్షలు వసూలు చేశాడట చుక్కా వెంకట్రావు. ఇవి కాక తనఖా కింద ఇంటి డాక్యుమెంట్ లు, బంగారు నగలు వసూలు చేసిన చుక్కా వెంకట్రావు డబ్బులు కట్టిన వివరాలు పొందుపరిచే జమా పుస్తకాలు చించేసినట్టు సదరు బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. దుబాయ్ వెళ్లక ముందు తమ వద్ద నుంచి ఖాళీ స్టాంప్ పేపర్లు, ప్రాంసరీ నోట్లపై సంతకాలు చేయించుకుని మోసం చేశాడని ఆరోపిస్తున్నారు. దుబాయ్ లో రెండేళ్ల పాటు పని చేసి సంపాదించిన మొత్తం డబ్బులు వెంకట్రావుకే కట్టామని, ఇప్పుడు తిరిగి చెల్లించమని అడిగితే తమను వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు బాధితులు. తామే కాదు అనేకమంది వెంకట్రావు బాధితులు సూసైడ్ లు చేసుకున్నారని, తమను ఆదుకోవాలని.. లేదా తమకు ఆత్మహత్యలే గతి అని అంటూ బాధితులు వాపోయారు.

# జెండాలు మార్చినా... లాభం లేదు

**కరీంనగర్ :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కీలక నేతలు వారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన సీనియర్లు. కాంగ్రెస్ అధికారానికి దూరం కావడంతో పార్టీ మారాలని జంప్ అయ్యారట. గంపెడాశలతో గులాబీ తీర్థం పుచ్చుకున్న ఆ నేతలకు?ఏ పదవీ దక్కకపోవడంతో అడియాశలయ్యాయట. కాంగ్రెస్‌లో కాంతులీనిన వారి పొలిటికల్ లైఫ్? ఒక్కసారిగా కళావిహీనంగా మారిందని వాపోతున్నారట. ఏదో ఒక పదవి వస్తుందని ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న వారంతా?ఎన్నికలు సమీపిస్తుండటంతో మెల్లగా నోరు విప్పుతున్నారట. ఆశించిన రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవులు రాక. ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించే పరిస్థితి కూడా లేదట. పార్టీలో చేరిన తర్వాత కనీస ప్రాధాన్యం దక్కక లోలోపల కుమిలి పోతున్నారట సదరు నేతలు. ఇలాగైతే తాము పాలిటిక్స్‌కు దూరం అయినట్టేననే భయం?వారిలో మొదలైందట, కరీంనగర్ అసెంబ్లీ నుంచి చల్మెడ లక్ష్మీనర్సింహరావు?రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. మంత్రి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తూ ఆయన బీఆర్ఎస్‌లో చేరారని ప్రచారం జరిగింది. ఎమ్మెల్యేల కోటా, స్థానిక సంస్థల కోటా, నామినేటెడ్ కోటాలోని ఎమ్మెల్సీలు ఒక్కొక్కటిగా భర్తీ కావడంతో చల్మెడ ఆశలపై చన్నీళ్లు చల్లినట్టయిందట. వేములవాడ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉంటారని ప్రచారం మొదలైందట. ఆయన స్వగ్రామైన మలకపేట ఆ నియోజకవర్గంలోనే ఉండడంతో పాటు?ఆయన ట్రస్టు ద్వారా పలు కార్యక్రమాలు చేస్తున్నారు. కోర్టు కేసులతో చెన్నమనేని రమేష్‌కు ఈసారి టికెట్ రాదని?తొలుత వ్యూహాత్మక ప్రచారం ప్రారంభించారట. వేములవాడలో లక్ష్మీనర్సింహారావే బీఆర్ఎస్ అభ్యర్థి అని పార్టీలో డిస్కషన్ నడుస్తోందట. దీంతో రమేశ్‌బాబుకు, చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మధ్య కోల్డ్ వార్ షురూ అయిందట. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరినా?చల్మెడ కలిసిరావడం లేదన్న చర్చ నడుస్తోంది.చొప్పదండి మాజీ శాసనసభ్యుడు కోడూరి సత్యనారాయణను గౌడ సామాజిక వర్గంలో బలమైన నేత. ఆయన చేరితో చొప్పదండి, కరీంనగర్ అసెంబ్లీకలో కలిసి వస్తుందని బీఆర్ఎస్లో జాయిన్ చేసుకున్నారట. ఆయనకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి లేదా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. ఓ దశలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవివి ఆయన పేరు తెరపైకి వచ్చిందట. అవేమి దక్కక పోగా?క్రమేపి పార్టీలో ఆయన ప్లేస్ నామమాత్రంగా మారిందట. పాపం ఈ మాజీ ఎమ్మెల్యే కరివేపాకులాగా మారారని చర్చ సాగుతోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైన తన సత్తా చూపాలని భావిస్తున్నారట కోడూరి. మరో సీనియర్ నేత సంతోష్‌కుమార్..సైతం బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్నారట. ఆయన తర్వాత చేరిన ఎల్ రమణకు ఎమ్మెల్సీ పదవి రావడంతో?తెరుమరుగయ్యారట. వచ్చే ఎన్నికల్లో తన సత్తా చూపించాలని ఫిక్స్ అయ్యారట.మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్?రసమయి బాలకిషన్ చేతిలో వరుసగా రెండుసార్లు ఓడిపోయారు. 2018లో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిపోయారు. గులాబీ పార్టీలో ఆరేపల్లి మోహన్‌కు సముచిత స్థానం దక్కలేదని వాపోతున్నారట. మానకొండూరు టికెట్ ఆశిస్తున్న ఆయనకు అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదట. పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో పక్కదారులు చూస్తున్నారట. కాంగ్రెస్‌లో ఎదురు లేని స్థితి నుంచి ప్రస్తుతం ఉనికి కోసం పాకులాడాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారట మోహన్ అనుచరులు. తన అనుచరులతో చర్చలు జరిపిన మోహన్ తాడో పేడో తేల్చుకోవాలని డిసైడ్ అయ్యారట.

# ఎన్డీయే బలపరిచే పనిలో అమిత్ షా

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు అస్పష్టత ఉంది. అందరు చూపు బీజేపీ వైపే ఉంది. బీజేపీ ఓటు బ్యాంక్ ఉపయోగపడుతుందని ఎవరూ అనుకోవడం లేదు కానీ.. ఆ పార్టీ తల్చుకుంటే ఎన్నికల్ని ఫ్రీ అండ్ ఫెయిర్‌గా నిర్వహించగలదని.. అదే ఫలితాలకు కీలకమని ఎక్కువ మంది నమ్ముతున్నారు. అందుకే ఆ పార్టీ ఎటు వైపు మొగ్గుతుందన్నది కీలకంగా మారింది. ఇలాంటి సమయంలో ఏపీకి వచ్చిన జేపీ నడ్డా, అమిత్ షా అధికార పార్టీపై ఘాటు విమర్శలు చేశారు. అమిత్ షా ..త ఎన్డీఏకు ఏపీలో 20 సీట్లు ఇవ్వాలని ప్రజల్ని కోరారు. అక్కడే బీజేపీ అగ్రనేత ఏపీలో పొత్తులపై హింట్ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో పొత్తులపై అమిత్ షా విశాఖలో పరోక్షంగా సంకేతాలు ఇచ్చి వెళ్లారని భావిస్తున్నారు. విశాఖలో నిర్వహించిన జన సంపర్క అభియాన్ బహిరంగసభలో మాట్లాడిన ఆయన? ఎన్డీఏ పక్షాలకు ఇరవై సీట్లను ఇవ్వాలని ప్రజలను కోరారు. మామూలుగా ఒంటరిగా పోటీ చేయాలనుకుంటే ? బీజేపీకి ఇరవై సీట్లు ఇవ్వాలని కోరేవారు. అయితే ఎన్డీఏ అని ప్రత్యేకంగా చెప్పడంతో కొత్త పొత్తులపై అమిత్ షా సంకేతాలు ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. నిజానికి ఇప్పటికీ బీజేపీతో జనసేన పొత్తు అధికారికంగా ఉంది. రెండుపార్టీలు పొత్తులో ఉన్నామని చెప్పుకుంటున్నాయి. కానీ ఎవరూ కలవడం లేదు. రాష్ట్ర బీజేపీ నేతల తీరుపై పవన్ అసంతృప్తిగా ఉన్నారు. వారితో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. అందుకే పొత్తులోనే ఉన్నా ఎవరి రాజకీయం వారు చేస్తున్నారు. అమిత్ షా కూడా ఎన్డీఏ అన్నారు కానీ బీజేపీ, జనసేన కూటమికి అనలేదు. అసలు జనసేన ప్రస్తావన తీసుకు రాలేదు. ఇటీవలి కాలంలో ఎన్డీఏలోకి కొత్త పార్టీలను తీసుకు రావాలని అమిత్ , షా మోదీ గట్టిగా ప్రయత్నిస్తున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. వదిలి పెట్టి వెళ్లిపోయిన పార్టీలను మళ్లీ ఆహ్వానిస్తున్నారని అంటున్నారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా కూటమి నుంచి వెళ్లిపోయిన అకాలీ దళ్ మళ్లీ బీజేపీతో జత కట్టేందుకు సిద్ధంగా ఉంది. దక్షిణాది నుంచి టీడీపీ, జేడీఎస్ వంటి పార్టీలను ఆహ్వానిస్తున్నట్లుగా చెబుతున్నారు. మొత్తంగా ఏపీలో ఎన్డీఏ ప్రస్తావన తీసుకు రావడంతో బీజేపీ కొత్త పొత్తుల గురించి విస్తృత ప్రచారం జరుగుతున్నట్లుగా రాబోయే రోజుల్లో కొత్త పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. గతంలో సీఎం జగన్ ఢిల్లీ పర్యటనకు వెళ్లి వచ్చిన తర్వాత .. వైఎస్ఆర్‌సీపీ ఎన్డీఏలో చేరేందుకు అంగీకారం తెలిపిందన్న ప్రచారం జరిగింది. టీడీపీని కూటమిలో చేరకుండా అడ్డుకోవడానికి జగన్ ఈ ఆఫర్ ఇచ్చారని చెప్పుకున్నారు. ఆ తర్వాత చంద్రబాబు కూడా ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో భేటీ అయ్యారు. దీంతో రెండు పార్టీల్లో ఏదో ఒకటి ఎన్డీఏలో చేరడం ఖాయమని చెబుతున్నారు. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేయడంతో ఎన్డీఏలో చేర్చుకునే ఆలోచన లేకపోవడంతోనే అలాంటి విమర్శలు చేశారని భావిస్తున్నారు.

# సర్కారీ స్కూళ్లలో భారీగా అడ్మిషన్లు

**మెదక్ :**

విద్యారంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం సర్కారీ స్కూళ్ల రూపురేఖలను పూర్తిగా మార్చివేసింది. నాణ్యమైన విద్య, చక్కటి మౌలిక వసతులు కల్పించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బడులకు ఇప్పుడు ప్రైవేటు స్కూళ్ల నుంచి వలసలు పెరుగుతున్నాయి. 'బడిబాట' ద్వారా జిల్లాలో ఇప్పటివరకు సుమారు 5,074 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా ప్రవేశాలు పొందారు. ఒక్కరోజే అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 113, ప్రైవేటు స్కూళ్ల నుంచి 64, నేరుగా అడ్మిషన్లు 250 వరకు ఉన్నట్లు డీఈవో తెలిపారు. కాగా, రేపటి నుంచి స్కూళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా విద్యాధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో బడిబాట కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నది. విద్యార్థుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్నది. ప్రైవేటు స్కూళ్ల నుంచి సర్కార్ బడుల్లో చేరేందుకు విద్యార్థులు జైకొడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 1 నుంచి 9వ తరగతి వరకు దాదాపు 5,074 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా ప్రవేశాలు పొందినట్లు డీఈవో ఆర్.రోహిణి వివరించారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒక్కరోజే అంగన్‌వాడీ



కేంద్రాల నుంచి 113, ప్రైవేటు స్కూళ్ల నుంచి 64, డైరెక్ట్ అడ్మిషన్లు 250 వరకు జరిగినట్లు తెలిపారు.స్కూళ్లను, స్కూల్ పరిసరాలతోపాటు తాగునీటి సదుపాయాలు వంటి సకల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న మధ్యాహ్న భోజన పథకం కూడా జిల్లాలో తొలిరోజు నుంచే అమలు పరిచేలా మండలస్థాయి విద్యాధికారులను డీఈవో ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అమలు చేయాల్సిన అన్ని పథకాలు ప్రారంభిస్తున్నారు.'మన బస్తీ-మనబడి' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని స్కూళ్లు ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయి. మరుగుదొడ్లు, తాగునీరు, కరెంటు తోపాటు క్లీన్ అండ్ గ్రీన్ ఉండే విధంగా గ్రీనరీ అమలు చేస్తున్నారు. స్కూళ్లకు జాతీయ నాయకులతో పెయింటింగ్ వేస్తున్నారు. పైగా ప్రభుత్వ పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఫలితాలు కూడా నమోదవుతున్నాయి. గత పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కూడా జిల్లాలో తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఫలితాలు నమోదైనట్లు డీఈవో తెలిపారు. పైగా జిల్లాల్లో ఉన్న దాదాపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన అందుబాటులో ఉంది. పదో తరగతి ఫలితాలు మెరుగుపడుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందడానికి ఆసక్తి చూపుతున్నారని జిల్లా అధికారి తెలిపారు.

# శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణానికి అనూహ్య స్పందన

**కేఎస్ఆర్టీసీకి రూ.1,40,22,898 చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం**

**బెంగళూరు**

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణానికి అనూహ్య స్పందన లభించింది. తొలిరోజు ఆదివారం 5,71,023 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. బెంగళూరు తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 1 నుంచి అర్ధరాత్రి 12 గంటల దాకా ప్రయాణించినట్టు అధికారులు వెల్లడించారు. వీరి ప్రయాణాల ద్వారా రూ. 1,40,22,898 రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లకు చెల్లించాల్సి ఉంది. కేఎస్ఆర్టీసీలో 1.93 లక్షల మంది ప్రయాణించగా రూ. 58.16 లక్షలు, బీఎంటీసీలో 2.01లక్షల మంది మహిళలు ప్రయాణించగా రూ. 26.19 లక్షలు, కల్యాణ కర్ణాటక లో 53,623 మంది ప్రయాణించగా రూ. 19.70 లక్షలు, వాయువ్య కర్ణాటకలో 1.28 లక్షలమంది ప్రయాణించగా రూ. 36.17 లక్షలుగా నిర్ణయించారు.



# మోడీ ప్రభుత్వ 9 ఏళ్ల సుపరిపాలన, పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**ఇంటింటి ప్రచారానికి సిద్ధం కావాలి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి..**

**కరీంనగర్**

గత తొమ్మిది సంవత్సరాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, పథకాలు, సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని , ఇంటింటి ప్రచారానికి బిజెపి శ్రేణులంతా సిద్ధం కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మహాజన్ సంపర్క్ అభియాన్ డోర్ టు డోర్ క్యాంపెయిన్ ఇన్చార్జి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కలిసి ఈనెల 20 నుండి చేపట్టే ఇంటికి ప్రచార కార్యక్రమ ఏర్పాట్ల విషయాలను వివరించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లోని బిజెపి శ్రేణులంతా ప్రతి ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి సుపరిపాలనను వివరించడం జరుగుతుందన్నారు. మోడీ బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల కోసం వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టిందని , కానీ రాష్ట్రంలోని కెసిఆర్ బిజెపి ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందన్నారు. అందుకే ప్రతి గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి , ఇంటింటికి తెలియజేయాలనే ఉద్దేశంతో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఇంటింటి ప్రచారంలో బిజెపి బాధ్యులందరూ, వివిధ మోర్చా బాధ్యులందరూ చురుకైన పాత్ర పోషించాలని, కేంద్ర ప్రభుత్వ పనితీరును ,పథకాలను వివరించి స్థానిక ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. పథకాల రూపకల్పనకు సంబంధించిన సమగ్ర వివరాల కరపత్రం ప్రతి ఇంటికి చేరవేయాలని, ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# స్వరాష్ట్రంలోనే గురుకులాలు బాగుపడ్డాయి

**విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలి**

**-తెలంగాణ అవతరణ ఉత్సవాలలో**

**జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్**

**మంథని**



స్వరాష్ట్రంలోనే గురుకులాలు బాగుపడ్డాయని, విద్యార్థులు చదువులలో రాణించి ఉన్నత స్థితికి చేరుకోవాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణ దశాబ్ద ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని రాష్ట్రంలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు) లో ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివళులర్పించారు. అవతరణ దినోత్సవాల్లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో గ్యాలరీని జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక విద్యాసంస్థలు గణనీయంగా అభివృద్ధి చెందాయని, ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలలో ఆంగ్ల విద్య ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల జీవితాలలో వెలుగులు నిండుకున్నాయని, గురుకులాల ద్వారా మట్టిలో మాణిక్యాలు గుర్తించబడుతుందన్నారు. విద్యార్థులకు సరైన అవగాహనతో వారికి దిశ నిర్దేశం చేస్తే వారు ఉన్నత స్థితికి చేరుకుంటారన్నారు. గతంలో తెలంగాణ రాకముందు విద్యాసంస్థలు దీనస్థితిలో ఉన్నాయని, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో గణనీయంగా విద్యాసంస్థలు పురోగతిని సాధించాయన్నారు. విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం మన ఊరు మన బడి అనే గొప్ప కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. జీవితంలో ఉన్నత ఆశయం పెట్టుకుని ఆశయానికి అనుగుణంగా విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంపీపీ కొండ శంకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మహేష్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజు, బోధన, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిరీష హత్య కేసును సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్

**హైదరాబాద్ :**



రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన శిరీష హత్య కేసుపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. ఈ కేసును కమిషన్ సుమోటో కేసుగా స్వీకరించింది. కథలాపూర్‌లో బాలిక హత్యపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. నిందితులను అరెస్ట్ చేయాలని, 3 రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని తెలంగాణ డీజీపీని జాతీయ మహిళా కమిషన్ ఆదేశించింది. పరిగి మండలం కాళ్ళాపూర్ గ్రామానికి చెందిన జట్టు శిరీష(19) శనివారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులో చెరువు దగ్గర హత్యకు గురైన సంగతి తెలిసిందే. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆదివారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అయితే సోమవారం బంధువులు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోగా పోలీసులు వెళ్లి నిలిపివేశారు. అనంతరం శిరీష మృతదేహాన్ని రీ పోస్టుమార్టం చేయాలని నిర్ణయించారు. మహిళా డాక్టర్‌ను గ్రామానికి తీసుకెళ్లి రీ పోస్టుమార్టం నిర్వహించారు. అయితే శరీర భాగాలను పరిశీలించి వైద్యులు వివరాలు సేకరించి ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. 24గంటల వ్యవధిలోనే రెండు సార్లు పోస్టుమార్టం ఎందుకు నిర్వహించాల్సి వచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శిరీష మృతదేహంపై గాయాలు, కళ్లను పొడిచినట్లు, శరీరం కింద భాగంగా స్క్రూడ్రైవర్ లాంటి వస్తువుతో గాయపరిచినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. అయితే శిరీషది హత్యగా పరిగణిస్తారా.. ఆత్మహత్యగా పరిగణిస్తారా..? అనేది పోలీసులు తెల్చాల్సి ఉంది.

# మీరు జాప్యం చేసి మాపై నిందలా?

**-సొమ్ము కేంద్రానిది....సోకు మీదా?**


**-సిగ్గులేకుండా మా ఘనతేనంటూ గొప్పలు చెప్పుకుంటారా?**

**-కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణ వ్యయమంతా కేంద్రానిదే**

**-80 శాతం వాటా ఇస్తానంటూ అంగీకరించి మాట తప్పింది మీరు కాదా?**

**-వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయండి**

**-రాష్ట్ర ప్రభుత్వ తీరుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ధ్వజం**



**కరీంనగర్**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తీగలగుట్ట సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓబీ) నిర్మాణానికి సంబంధించి టెండర్లు ఖరారైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఘనతగా చెప్పుకుంటూ బీఆర్ఎస్ నేతలు సీఎంకు పాలాభిషేకం చేస్తూ సంబురాలు చేసుకోవడంపట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ తప్పుపట్టారు. ఆర్వోబీ కేంద్రం ఆమోదం తెలిపి 7 నెలలైనా ఇంతవరకు ఎందుకు టెండర్ పనులను ఖరారు చేయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆర్వోబీ నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం 126 కోట్ల 74 లక్షల రూపాయలను కేంద్రమే చెల్లించేందుకు అంగీకరించిన విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఆర్వోబీ నిర్మాణ పనులను ప్రారంభించి తొందరగా పూర్తి చేయాలని అనేకమార్లు తాను ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం వాస్తవం కాదా? జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు ధర్నాలు, ఆందోళనలు చేసింది నిజం కాదా? అని అన్నారు. "ఇదిగో.. .ఆధారాలు.. ఆర్వోబీ నిర్మాణం, నిధుల కేటాయింపుతోపాటు తొందరగా పనులు పూర్తి చేయాలంటూ నేను ప్రభుత్వానికి, అధికారులకు రాసిన లేఖలివిగో..." అంటూ కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత శాఖ అధికారులకు రాసిన లేఖలను, ప్రత్యుత్తరాలను మీడియాకు విడుదల చేశారు."ఆర్వోబీ నిర్మాణానికయ్యే ఖర్చులో 80 శాతం వాటా చెల్లించడానికి తొలుత అంగీకరించింది మీరే. ఆ తరువాత మాట తప్పింది మీరే. కేంద్రమే నిర్మాణ వ్యయం మొత్తాన్ని భరించేందుకు సిద్ధమై ఆమోదం తెలిపినా పనులను ప్రారంభించకుండా జాప్యం చేసింది మీరే. తిరిగి కేంద్రం వల్లే జాప్యమవుతోం దంటూ కేంద్రంపై నిందలేస్తారా?"అంటూ బీఆర్ఎస్ నేతలను నిలదీశారు. సొమ్ము కేంద్రానిదైతే... సోకు బీఆర్ఎస్ నేతలదే... అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటూ పాలాభిషేకాలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా... ఆర్వోబీ నిర్మాణం విషయంలో జరుగుతున్న జాప్యానికి తామే కారణమంటూ ముక్కు నేలకు రాసి కరీంనగర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేసి కరీంనగర్ ప్రజలకున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# ఏపీలో విస్తరించిన రుతుపవనాలు.. అంతంతమాత్రంగానే వర్షాలు

**విశాఖపట్నం:**

రాయలసీమ లోని పుట్టపర్తి వరకు సోమవారం నైరుతి రుతుపవనాల విస్తరించాయి. తమిళనాడు లో మిగిలిన ప్రాంతాలు, కర్ణాటక, కొంకణ్, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు, పశ్చిమబెంగాల్, సిక్కిం, బిహార్‌లలో కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించినట్టు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో దక్షిణ కోస్తాలోని శ్రీహరికోట వరకూ ఆదివారం నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. అయితే రుతుపవనాలు ప్రవేశించిన ప్రాంతాల్లో స్వల్పంగా తప్ప విస్తారంగా వర్షాలు కురవడం లేదు. కొద్ది ప్రాంతాలను రుతుపవనాలు తాకినా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత, వడగాడ్పులు కొనసాగుతున్నాయి. సోమవారం 46 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 184 మండలాల్లో వడగాడ్పులు వీచాయి. అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంలో 44.8 డిగ్రీలు, పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ, వీరఘట్టంలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మంగళవారం 43 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 266 మండలాల్లో వడగాడ్పులు, బుధవారం 56 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 294 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో పలుచోట్ల తీవ్ర వడగాడ్పులు, తరువాత మూడు రోజులు వడగాడ్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా సోమవారం కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**15న తీరం దాటనున్న అసాధారణ తుఫాన్**

తూర్పుమధ్య అరేబియా సముద్రంలో గల అసాధారణ తుఫాన్ 'బిపర్జాయ్' వాయువ్యంగా పయనించి సోమవారం సాయంత్రానికి గుజరాత్‌లోని పోరుబందర్‌కు 310 కిలోమీటర్లు నైరుతిగా కేంద్రీకృతమై ఉంది. ఇది ఈనెల 14వ తేదీ వరకు ఉత్తరంగా, తరువాత ఉత్తర ఈశాన్యంగా పయనించి అతి తీవ్రతుఫాన్‌గా బలహీనపడి 15వ తేదీ ఉదయం సౌరాష్ట్ర-కచ్, పాకిస్థాన్ మధ్య తీరం దాటనున్నది. తీరం దాటే సమయంలో గంటకు 125 నుంచి 135, అప్పుడప్పుడు 150 కి.మీ. వేగంగా బలమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గుజరాత్ తీర ప్రాంతంలో పెనుగాలులు వీస్తాయని, భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్

**-నియోజకవర్గంలో అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు**

**-మంథని నియోజకవర్గ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్**

**మంథని**



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లుగానే మంథని నియోజకవర్గంలోని దివ్యాంగులకు జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అండగా నిలుస్తున్నారని మంథని నియోజకవర్గ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు .దివ్యాంగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ 4వేల16 రూపాయలకు పెన్షన్ పెంచినందుకు కృతజ్ఞతగా మంగళవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటానికి దివ్యాంగులు పాలాభిషేకం నిర్వహించారు. మంథని నియోజకవర్గ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎంతో మంది దివ్యాంగులకు తనవంతు సహకారాన్ని పుట్ట మధు అందించారని కొనియాడారు. తన తల్లిపేరున స్థాపించిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా దివ్యాంగులకు బ్యాటరీతో కూడిన మూడు చక్రాల సైకిళ్లు, వాహనాలు అందించారని, అలాగే ప్రభుత్వపరంగా అందే లబ్దిని సైతం చేకూర్చారని ఆయన అన్నారు. దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని సకలాంగులతో సమానంగా చూడాలనే ఆలోచనతోనే జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ దివ్యాంగులకు తనవంతు సహకారం అందిస్తున్నారని శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ నాయకుడు దివ్యాంగుల పక్షాన నిలువలేదని, కనీస సాయం అందించలేదని అన్నారు. పుట్ట మధూకర్‌లాంటి నాయకుడు లేడని తమలాంటి దివ్యాంగులకు అందించే సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలుకు వివరించి చెప్పాలి

**కార్యకర్తలు మరింత పట్టుదలతో**

**కష్టపడి పనిచేస్తే విజయం బిజెపి దే**

**జిల్లా అధ్యక్షులు రావులరాజేందర్**

**,బీజేపీ రాష్ట్ర నాయకులు**

**చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**కమాన్ పూర్**




పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ బీజేపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కమాన్ పూర్ మండల స్థాయి కార్యకర్తల సమావేశం కమాన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు జంగపల్లి అజయ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ , రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొని కమాన్ పూర్ మండల పార్టీ ఆఫీస్ ను ప్రారంభించి,కార్యకర్తలకు భవిష్యత్తు కార్యాచరణ వివరించారు, అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథకలు మరింతగా ప్రజలకు వివరించాలని, కేంద్రం లో మళ్ళీ మనమే అధికారం లోకి వస్తున్నాం, మన ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచం లో భారత దేశాన్ని ఒక మార్గదర్శకంగా తీర్చిదిద్దరు, కరోనా తో ప్రపంచం అల్లాడి పోతుంటే ఉచిత టీకాలు ఇచ్చి ఆదుకున్నారు,బి ఆర్ స్ కు గట్టి పోటీ ఇస్తున్న పార్టీ బీజేపీ పార్టీ,బి ఆర్ స్ నియంత, కుటుంబ పాలనకు చరమ గీతం బీజేపీ పార్టీ తో పాడుదాం, పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ లో సముచిత స్థానం ఉంటుంది, కష్టపడ కార్యకర్తకు గుర్తింపు బీజేపీ పార్టీ లో ఉంటుంది దానికి నిదర్శనం మన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ , రానున్న రోజులో బీజేపీ మరింత పుంజుకుంటుంది, మంథని ప్రాంతంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి, కాంగ్రెస్, బి ఆర్ స్ మంథనికి చేసిన అన్యాయని, దోపిడీని ప్రజలకి మనమే వివరించాలి,ప్రజల్లో చర్చ జరగాలి కేంద్రం లో మరోసారి బీజేపీ తెలంగాణలో ఈసారి బీజేపీ అనే నినాదం ముందుకు సాగుదాం అన్నారు .ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
















Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950